17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
27 బుధవారం, మార్చి 2024 పేజీలు: 08

## ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల కోడ్ ను తప్పక పాటించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: భారత ఎన్నికల కమీషన్ నిబంధ నల మేరకు ఎన్నికల కోడ్ అమ లులో ఉన్నపుడు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక ప్రవర్తనా నియ మావళి వర్తిస్తుందని.. ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగులకు సూచిం చారు. సాధారణ ఎన్నికలు-2024 షెడ్యూలు విడుదల చేసినప్పటి నుండి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని.. ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి విధు లను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు ప్రవర్తన నియమా వళిని, చేపట్టా ల్సిన విధులను జిల్లా కలెక్టర్ తెలియ జేసారు. ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన తీరు నిష్పక్షపాతంగా ఉండాలి. ఏ రాజకీయ పార్టీకి, అభ్యర్థికీ అను కూలంగా వ్యవహ రిస్తు న్నారనే సందేహాలు, ఆరో పణలకు ఆస్కారమివ్వ కూడదు. ఉద్యో గులు రాజకీయ పార్టీలు నిర్వహించే కార్య క్రమంలో పాల్గొ న్నా, పార్టీల నుంచి ప్రయోజ నం, బహుమతులు పొందినా, అనుచి తంగా ప్రభావితం చేసేం దుకు ప్రయ త్నించినా అది ఎన్నికల ప్రవర్తన నియమా వళికి విరుద్ధం. ఎన్నికల నిర్వహణతో సంబంధమున్న అధికారుల బదిలీలపై నిషేధం ఉంటుందని వివరించారు

## వైఎస్సార్ సీపీ లో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం

### డిప్యూటీ సింఎం ఎస్బీ అంజాద్ భాష, మేయర్ కే.సురేష్ బాబు



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం కల్పించ డంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరవాతే మిగతా పార్టీలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష స్పష్టం చేశారు. కడప జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా కడప మాసాపేట కు చెందిన సీనియర్ నాయకుడు గుండ్లపల్లి గరుడాద్రిని ఎంపిక చేశారు. ఈ క్రమంలో కడపలోని అపూర్వ కళ్యాణ మండపంలో జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మేయర్ సురేష్ బాబు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరికి కృషి చేయాలని సూచిం చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ వైసిపి అండగా ఉండడంతో పాటు న్యాయం చేస్తామని వారు స్పష్టం చేశారు. జిల్లా అధికార ప్రతి నిధిగా నియమితులైన గుండ్లపల్లి గరుడాద్రిని వైసీపీ నేతలు ఘనంగా సత్కరిం చారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి , కడప మేయర్ సురేష్ బాబులతో పాటు ఇతర నాయ కులకు గరుడాద్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సుబ్బా రెడ్డి, సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, నాయకులు జయ చంద్రారెడ్డి తోటా కృష్ణ రామ్మో హన్ రెడ్డి దాసరి శివ సాయి హుస్సేన్ ఎల్లారెడ్డి రమేష్ రెడ్డి సాయి దత్త మధు కార్పొరేటర్లు బాలకృష్ణారెడ్డి రామలక్ష్మణ రెడ్డి త్యాగరాజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఎస్సీ సెల్ నాయకులు ఇతర ముఖ్య సనేతలు పాల్గొన్నారు

## పంతగాని మౌనానికి
# అర్థం ఏమిటో?

● పోటీ చేయాల్సిందేనంటన్న మెజార్టీ కార్యకర్తలు ● గాలం వేస్తున్న వివిధ పార్టీలు ● అభ్యర్థిత్వంపై మౌనముద్ర ● పార్టీ ఆదేశాల కోసం ఎదురుచూపు ● పోటీ చేస్తే విజయం తథ్యం అంటున్న కార్యకర్తలు ● వ్యూహాన్ని అమలుపరిచేలా పక్కా ప్రణాళికలు ● బలమైన అభ్యర్థిగా నియోజకవర్గంలో గుర్తింపు



2 లో

"పంతగాని నరసింహ ప్రసాద్ ఈ పేరుకి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. ప్రతిపక్ష టీడీపీ పార్టీలో ఆయన రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ, సొంత పార్టీతో పాటు, అధికార పార్టీ నాయకులలో కూడా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇంకా గత ఎన్నికలలో రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి ఓటమి చెందినా గడచిన ఐదేళ్లలో నియోజకవర్గాన్ని వదలకుండా అందరి మన్ననలు పొందుతూ, టిడిపి అభ్యర్థి అంటే పంతగాని నరసింహ ప్రసాద్ అనేలా ప్రజల్లో చొచ్చుకు పోయారు. అయితే నాయకుల విభేదాలతో రైల్వేకోడూరు నియోజకవర్గం పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించడం జనసేన అభ్యర్థిగా నియోజకవర్గానికి పరిచయం లేని వ్యక్తిని ప్రకటించడం, ఈ ప్రకటన తర్వాత కూడా అభ్యర్థిత్వంలో ముందు వరుసలో ఉన్న నరసింహ ప్రసాద్ మౌనం పాటిస్తూ ఉండడం చూస్తుంటే ఆయన అంతరార్థం ఏమిటో ఎవరికి అందు పట్టకుండా ఉంది."

## ప్రజాగళం బహిరంగ సభకు
# సర్వం సిద్ధం

### - టిడిపి అధినేత చంద్రబాబుకు అపూర్వ స్వాగతం పలుకుదాం

### - జయప్రదం చేయాలని షాజహాన్ బాషా శ్రేణులకు పిలుపు



మదనపల్లె,మేజర్‌న్యూస్: నేడు మదనపల్లి పట్టణంలోని బెంగళూరు బస్టాండు లో నిర్వహించనున్న ప్రజాగళం భారీ బహిరంగ సభకు సర్వం సిద్ధ మైనట్లు మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం తమ నివాసం వద్ద మూడు మండలాలు, పట్ట ణానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రజా గళం భారీ బహిరంగ సభకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు హాజరవుతు న్నారని ఆయనకు అపూర్వ స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు. మదన పల్లెకు బుధవారం సాయంత్రం 6 గంటలకు చేరుకుంటారని, 6.45 గంటలకు బహిరంగ సభ ప్రారంభమవుతుందన్నారు. ఈ పర్యటన మనందరికీ ఎంతో కీలకమని మదనపల్లె, నిమ్మనపల్లి, రామసముద్రం మూడు మండలాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,సీనియర్ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, రామిశెట్టి నీలకంఠ, ఆర్.జె.వెంకటేష్, జీవి నాయుడు, జోళపాలెం భవానీ ప్రసాద్, నాగూర్ వలి, షంషీర్, బీదం గురునాథ్ యాదవ్, విజయమ్మ తది తరులు పాల్గొన్నారు.

## పైకం ఇస్తే పరీక్ష ల్లో పాస్ గ్యారెంటీ

● ప్రైవేట్ విద్యా సంస్థల కనుసన్నల్లో ఓపెన్ స్కూల్ పరీక్షలు ● చూసి రాతలను తలపిస్తున్న పబ్లిక్ పరీక్షలు ● ఓపెన్ ఇంటర్ పరీక్షల్లో అన్ని అవకతవకలే ● అభ్యర్థికి బదులు మరొకరు పరీక్షలు ● భారీగా మాస్ కాపీయింగ్ ● స్థాయిని బట్టి అధికారులకు ముడుపులు



అన్నమయ్యజిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: పైసలు ఇస్తే పాస్ గ్యారెంటీ,చూసి రాతలను తలపిస్తున్న పబ్లిక్ పరీక్షలు, అభ్యర్థి పరీక్ష రాయాల్సిన అవసరం ఉండదు,అందుకు గాను ఇంకొంత పైకం ముట్ట చెబితే చాలు, ఇంకెవరైనా పరీక్షకు హాజరు కావచ్చు. అన్ని సదుపాయాలు అందు బాటులో ఉన్నాయి కాదంటే ప్రతి సదుపాయానికి ప్రత్యేక పైకం చెల్లించాల్సిందే,స్థాయిని బట్టి పరీక్షల నిర్వహణలో ఉన్న విద్యాశాఖ అధికారులకు ముడుపులు ఈ తంతు మొత్తం ఎక్కడ జరుగుతుందో తెలుసుకోవాలంటే అన్నమయ్య జిల్లా రాజంపేటకు రావాల్సిందే. రాజంపేట పట్టణంలో గత కొద్దిరోజులుగా ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్షల్లో అన్ని అక్రమాలే జరుగుతున్నాయి. పరీక్ష కేంద్రాలకు తాళాలు వేసి మరి పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్ష కేంద్రం ఆవరణంలోనే గళ్ళు దర్శనమిస్తున్నాయి, పరీక్షలకు సంబంధించి మాస్ కాపీ దృశ్యాలు ఇక్కడ దర్శనమిస్తున్నాయి. జవాబు పత్రాలను జిరాక్స్ చేస్తూ బయట నుంచి కాపీలను పరీక్ష కేంద్రంలోని పంపిస్తున్నారు. ఇది ఎలా ఉంటే ఇంకొక అడుగు ముందుకేసి ఇన్విజిలేటర్లే పరీక్ష రాసే అభ్యర్థులకు గైడ్లను సప్లై చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి..అసలు పరీక్ష రాసే అభ్యర్థికి బదులు మరొకరు పరీక్ష రాస్తున్న అధికారులకు నిమ్మకు నీరుతున్నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇందుకు అధికారులకు అదనంగా మరికొంత పైకం ముట్ట చెప్పాల్సి ఉందని కొందరు విద్యార్థులు బహిరంగంగానే విమర్శించారు. ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షల

మిగతా 2 లో

మొదటిపేజీ తరువాయి

# పంతగాని మౌనానికి అర్థం ఏమిటో?





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఎవరైనా ఓటమికి చెందితే మళ్ళీ ఎన్నికల వరకు అటువైపు కన్నీటి కూడా చూడరు. కానీ కొంతమంది మాత్రం ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని సామెతను గుర్తు చేస్తూ చాలా కష్టపడి పనిచేస్తారు. అలా పని చేసిన వ్యక్తి టిడిపి రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్. ఆయన అంతగా గురిపెట్టిన నియోజకవర్గం రైల్వే కోడూరు. ప్రస్తుతం ఇక్కడ ఉమ్మడి పార్టీల అభ్యర్థిగా జనసేన నుండి యనమల భాస్కర్ అనే వ్యక్తిని ప్రకటించడంతో మెజార్టీ నాయకులు కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగేళ్లుగా నియోజకవర్గంలో పంతగాని నరసింహ ప్రసాద్ తెలియని టిడిపి నాయకుడు కార్యకర్త, జనసేన కార్యకర్తలు, బిజెపి కార్యకర్తలు లేరంటే అతిశయోక్తి లేదు. మరి అంతగా ప్రజాదరణ ఉన్న వ్యక్తిని కాదని నియోజకవర్గంతో సంబంధం లేని వ్యక్తికి టికెట్ రావడం చూస్తుంటే దీని వెనుక పెద్దతంగమే జరిగిందని, రైల్వే కోడూరులో పార్టీ గెలుపు కంటే నాయకుల బలుపే బలంగా నిలబడిందని, అందుకే బలమైన వ్యక్తిని కాదని, ఇతర వ్యక్తులకు టికెట్లు కేటాయిం చేందుకు ఇక్కడి నాయకులు కుట్రలు పన్నారని పలువురు నాయకులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికీ ప్రకటించిన అభ్యర్థిని కాదని సోషల్ మీడియాలో, పార్టీ అనుబంధ గ్రూపుల్లో పంతగాని నరసింహ ప్రసాద్ పేరు మారుమోగుతుంది. మరి ఇంత ప్రజాదరణ ఉన్న పార్టీ అధిష్టానం నాయకులు ప్రజల మనోభావాలను ఎందుకు పట్టించుకోలేదో అర్థం కాని పరిస్థితుల్లో కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. మరి తన కష్టానికి ఫలితం దక్కకుండా చేసిన వారిపైన, అభ్యర్థి ప్రకటింపైన నరసింహ ప్రసాద్ ఎటు వంటి అభిప్రాయం వ్యక్తం చేయకుండా మౌనంగా ఉండడం చూస్తుంటే భవిష్యత్తులో ఆయన వ్యూహం ఏమిటో అంతు పట్టడం లేదు. టిడిపి పార్టీకి వీర విధేయుడైన ఆయన అధిష్టానం తీసుకున్న నిర్ణయం పట్ల ఎలా రియాక్ట్ అవ్వాలో అర్థం కాక మౌనంగా ఉన్నారా లేక కార్యకర్తల మనోభావాలను అర్థం చేసుకొని ముందుకెళ్లేందుకు సమయం తీసుకుంటున్నారో అతి త్వరలోనే తెలనుంది.

## కార్యకర్తల నుండి భారీగా మద్దతు

జనసేన అభ్యర్థిగా యనమల భాస్కర్ ను ప్రకటించినప్పటి నుండి రైల్వే కోడూరు నియోజకవర్గంలో అంతగాని నరసింహ ప్రసాద్ కు టికెట్ కేటాయించాలని, ఆయన అయితేనే వైసీపీని బలంగా ఢీకొని విజయం సాధించగలరని మూడు పార్టీల నాయకులు బలంగా పంతగానికి మద్దతుగా నిలుస్తున్నారు. ఇప్పటికే పార్టీ అధిష్టానయానికి తెలిసేలా పలువురు తమ అబి ప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఎన్ని రోజులు వర్గ విభేదాలలో నలిగిపోయిన కార్యకర్తలు కూడా తమ ఆత్మ గౌరవం నిలబడాలంటే, పార్టీ విజయం సాధించాలంటే పంతగాని నరసింహ ప్రసాద్ సరైన అభ్యర్థి అంటూ సోషల్ మీడియాలో తమ మద్దతుతో హెూరెత్తిస్తున్నారు. ఇప్పటికే తమ అబి ప్రాయాలను అనేక విధాలుగా అధిష్టానానికి అందేలా చర్యలు చేపట్టారు. మరి కార్యకర్తల మనోభావాలను అర్థం చేసుకొని గెలుపు గుర్రాన్ని బరిలోకి దించుతారో లేదో వేచి చూడాలి.

## పంతగాని కోసం గాలం వేస్తున్న పలు పార్టీలు,,

టిడిపి సాంస్కృతిక అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ కు రైల్వే కోడూరు టికెట్ కేటాయించకపోవడంతో ఆయనను ఎలాగైనా తమ పార్టీలోకి తీసుకోవాలని పలు పార్టీల నాయ కులు ఇప్పటికే గాలం వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే నరసింహ ప్రసాద్కు టిడిపి వీర విదేయుడిగా పేరు ఉండడం, అధికార పార్టీ వైఫల్యాలను ఎండ కట్టడంలో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం తో ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరు గాలం వేసిన లొంగే పరిస్థితుల్లో లేరని, అందుకే భవిష్యత్తు వ్యూహంపై మౌనం పాటిస్తూ ముందుకు వెళ్తున్నారని ఆయన అనుచరులు తెలియజేస్తున్నారు.

## పోటీ చేసే అవకాశం అయితే పక్కా

నరసింహ ప్రసాద్ పార్టీ నిర్ణయాలను గౌరవిస్తూ మౌనముద్ర పాటిస్తున్న, మెజారిటీ నాయకులు కార్యకర్తలు ఆయన పోటీలో ఉండాల్సిందేనని, ఆయనకు తమ పూర్తి మద్దతు తెలియజేస్తామని, ఇన్నాళ్లు కష్టపడి పార్టీని బలోపేతం చేసామని, అయితే వైసీపీకి అనుకూలంగా అధిష్టానం నిర్ణయం సరికాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో పంతగాని నరసింహ ప్రసాద్ కే తమ మద్దతు ఉంటుందని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పూర్తి మద్దతు తెలియజేస్తామని పలు మండలాల నాయకులు కార్యకర్తలు తెలియజేస్తున్నారు.

## కుట్రలు కుతంత్రాలతో కష్టం కనపడలేదా?

రైల్వే కోడూరు నియోజవర్గంలో పంతగానికి టికెట్ రాకుండా చేసేందుకు కొందరు చేసిన కుట్రలు, కుతంత్రాలలో పార్టీ కోసం ఆయన పడ్డ కష్టం కనపడకుండా పోయిందని, రైల్వే కోడూరులో ఉమ్మడి అభ్యర్థి ఓటమిపాలైన పర్వాలేదు కానీ నరసింహ ప్రసాద్ కి మాత్రం టికెట్ దక్కకూడదు అని కొందరు చేసిన ఎత్తులు ఫలించాయని, అయితే కార్యకర్తలు మాత్రం ఆ వ్యక్తినే కోరుకుంటున్నారని, మరి అధిష్టానానికి పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తులు, కార్యకర్తలు మెచ్చిన వ్యక్తులు కావాలో లేక పైరవీలు చేసే వారు కావాలో తేల్చుకోవాలని, తాము మాత్రం తమకు అండగా నిలిచే లీడర్ కే మద్దతు ఇస్తామని పలువురు కార్యకర్తలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలామంది కార్యకర్తలు ఈసారి రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓటింగ్ లో పాల్గొన కూడదని ఆని నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారంటే మరి అధిష్టానం నిర్ణయం కార్యకర్తల మనసులను ఎంతగా బాధపెట్టిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి పార్టీల అధిష్టానాలు కార్యకర్తల మనోభావాలను గుర్తిస్తాయో పైరవీలకు పెద్దపీట వేస్తాయో వేచి చూడాలి. మొత్తానికి అందుతున్న సమాచారం ప్రకారం అయితే రైల్వే కోడూరు నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో నరసింహ ప్రసాద్ ను బరిలో నింపేందుకు కార్యకర్తలు మాత్రం భారీగానే కసరత్తు చేస్తున్నారనీ స్పష్టమవుతుంది.

# పైకం ఇస్తే పరీక్ష ల్లో పాస్ గ్యారెంటీ

మొదటిపేజీ తరువాయి



నిర్వహణ కోసం రాజంపేట లోని కొన్ని విద్యా సంస్థలు అభ్యర్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేసినట్లు సమాచారం. ఇందులో పరీక్షల్లో అభ్యర్థిని మార్చడానికి ఒక రేటు, కాఫీలు కొట్టించడం కోసం మరో రేటు దీనికోసం అదనంగా మరికొంత మొత్తంలో ఫీజులు వసూలు చేసినట్లు సమాచారం. పరీక్షల నిర్వహణలో జిల్లా విద్యాశాఖ అధికారుల నుంచి స్థానిక విద్యాశాఖ అధికారి వరకు ఇన్విజిలేటర్ నుంచి అటెండర్ వరకు వారి వారి స్థాయిని బట్టి ముడుపులు మొట్ట చెప్పినట్లు సమాచారం. కొందరు ఉద్యోగస్తులు ప్రమోషన్ల కోసం పరీక్షలు రాస్తున్నారు. దీనిని ఆదునుగా భావించిన పరీక్ష నిర్వాహకులు వారి వద్ద నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. వీటిని అరికట్టాల్సిన అధికారులే భారీ మొత్తంలో ముడుపులు తీసుకుని మిన్నకున్నట్టు సమాచారం. సాక్షాత్తు ఫ్లయింగ్ స్క్వాడ్ గా విధులు నిర్వహిస్తున్న అధికారుల ముందే మాస్ కాపీంగ్ జరుగుతున్న పట్టించుకున్న పాపన పోలేదని పదవులు విమర్శిస్తు న్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై చర్యలు తీసుకొని పరీక్షలు సజావుగా సాగేటట్లు చూడాల్సిన అవసరం ఉంది. అవినీతికి పాల్పడి అధికారులను, ప్రోత్సహిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బిజెపి అధిష్టానం నా సేవలు గుర్తించాలి మాజీ ఎమ్మెల్యే జయరాములు



బద్వేలు మేజర్న్యూస్: బద్వేలులో తను చేసిన సేవలు ప్రజలు గుర్తించి తనకు బిజెపి అధి ష్టానం అభ్యర్థిగా స్థానం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే జయ రాములు కోరారు. 2014 నుండి 2019 వరకు బద్వేలు నియోజక వర్గం శాసన సభ్యులుగా పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించానని అన్నారు దాదాపు 8వేల మందికి పెన్షన్లు, రెండు వేలకు పైగా ప్రభుత్వ గృహాలను, రైతుల కోసం సోమశిల వెనుక జలాల నుండి ఒక టీఎంసీ నీటిని అందించడంలో ఎనలేని కృషి చేశానని అన్నారు. నేటి రాజకీయ పరిస్థితులలో బిజెపి అధిష్టానం స్థానికులకు కాకుండా ఇతరులకు అవకాశం కల్పించడం ఏ విధంగా సమంజసమన్నారు. స్థానికేతరులు తమ స్వార్థపు ఆలోచనలతో బద్వేలు బిజెపి ఎమ్మెల్యే టికెట్ ఆశించడం ఎంతవరకు న్యాయమన్నారు ప్రజలకు సేవలు అందించడానికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కూడా వదిలి రాజకీయాల్లోకి వచ్చానన్నారు బిజెపి సీనియర్ నాయకులు సోము వీర్రాజు యొక్క తాను బిజెపిలోకి వచ్చా నన్నారు. 2019 మధ్యంతర ఎన్నికల్లో బిజెపి తరఫున పోటీ చేసి ఓడిపోవడం జరిగిందన్నారు. దళితుడని, హిందువునైన నాకు ఎమ్మెల్యేగా అవ కాశం కల్పించక పోవడం బాధాకరమన్నారు. అధిష్టానం నాకు న్యాయం చేయాలని కోరారు. ప్రజలకు చేసిన సేవలకు గాను ఈసారి తప్పకుండా నాకు ఉందన్నారు.

# ప్రతిభ చాటిన ఏకలవ్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు




రాజంపేట మేజర్న్యూస్: ఈనెల 24, 25, 26వ తేదీలలో కన్యాకుమారిలో జరిగిన జాతీయ స్థాయి సిలంబం ఛాంపియన్షిప్ (కర్ర సాము)లో ప్రతిభ చాటి పథకాలు సాధించారని మాస్టర్లు రెడ్డి ప్రవీణ్, ఉద్దండపు బాలాజీ గణేష్ లు తెలిపారు. నేషనల్ సిలంబం(కర్ర సాము) ఛాంపియన్ షిప్ లో తమ క్రీడాకారులు సురుల్ వాల్ విభాగంలో టి.శివకుమార్ రజత పతకం, వై. గంగాధర్, టి.రేవంత్ రెడ్డి కాంస్య పథకాలు, ఈటె విభాగంలో కె.ఎల్ భరణి కుమార్ కాంస్య పతకం, కృతిక రెడ్డి రజత పతకం సాధించినట్లు వారు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించినప్పుడే సర్వతో ముఖాభివృద్ధి చెందుతారని, తమ అకాడమీ ద్వారా జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించడం గర్వకారణమని తమ విద్యార్థులకు ప్రశంసలు తెలియజేశారు.

# దర్గాగా స్థలాన్ని ఆక్రమించి షాపు ఏర్పాటు



మైదుకూరు మేజర్న్యూస్: మైదుకూరు నియోజకవర్గం మైదుకూరు మండలం లోని ఆదిరెడ్డి పల్లె సచివాలయ ఆవరణంలోదర్గాగా స్థలాన్ని ఆక్రమించి షాపును ఏర్పరచుకున్న టీ కొత్తపల్లి గ్రామ వైసీపీ నాయకులు బండి మల్లి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ స్థలాన్ని అక్రమ దారుల నుండి కాపాడాలంటూ కోరుతున్న ఆదిరెడ్డి పల్లె గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామ ప్రజలు కోరడం జరిగింది.

# టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన ఆర్.జె.వెంకటేష్

మదనపల్లె, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పర్యటిస్తు న్నారు. ఇందులో భాగంగా మదనపల్లి పట్ట ణానికి చెందిన రాజంపేట పార్లమెంట్ అధి కార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందు లో భాగంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ చంద్రబాబు తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారని, త్వరలో జరగబోవు ఎన్నికల సమరానికి ముమ్మర ప్రచారం నిర్వహించాలన్నారు. ముఖ్యంగా మదనపల్లిలో తెలుగుదేశం జెండా ఎగురవేయాలని దిశానిర్దేశం చేశారన్నారు. అధినేత ఆదేశాల మేరకు మూడు పార్టీల నాయకులు కలిసికట్టుగా పనిచేసి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపునకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా నేడు అనగా (బుధవారం) మదనపల్లెలో చంద్రబాబు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారు.



# ఎమ్మెల్యే,ఎంపీ సీట్ల కేటాయింపులో బలిజలకు తీవ్ర అన్యాయం

- బలిజలకు ప్రాధాన్యతనిచ్చే పార్టీలకే తమ సహకారం
- రాయల్ యూత్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు రేగడి ప్రసాద్ బాబు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : బలిజ సామాజిక వర్గాన్ని కేవలం ఓటు బ్యాంకుగానే కాకుండా జనాభా దమాషా ప్రకారం తగిన గుర్తింపు,గౌరవం ఇవ్వాలని రాయల్ యూత్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు రేగడి ప్రసాద్ బాబు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఎంఎస్ఆర్ థియేటర్ వద్ద రాయల్ యూత్ సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి రాయల్ యూత్ సొసైటీ గౌరవ అధ్యక్షురాలు ఆర్.కాంతమ్మ, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముని గోపాల కృష్ణ,జ్యూడిషియల్ విశ్రాంత ఉద్యోగి ధనలక్ష్మి, సొసైటీ జనరల్ సెక్రెటరీ సౌజన్య లక్ష్మి,పసుపులేటి వర ప్రసాద్,కోశాధికారి సుంకర రామచంద్ర, ఉపాధ్యక్షులు జి.లలిత,గుండాల రామచంద్ర,జాయింట్ సెక్రటరీలు స్వరూపా, శ్యామల, కొండయ్య, శివన్న, చంద్రశేఖర్, మల్లికార్జున, జి.శ్రీధర్ బాబు, ఒబులేష్, జయరామ్, మంజునాథ, రఘు, సాంబశివ, రామ్ గోపాల్, బీ.సురేష్, వై.మల్లికార్జున, బీ.నాగరాజ, ఎం.దివ్య ప్రసాద్ రాయల్, బీ.లక్ష్మి నారాయణ, ఎం.ఆనంద, గోపాల్, బత్తల గోపాల్, ఎ.హరి, కే. చంద్రశేఖర, ఎస్.ఆదికేశవులు, వి.మహేశ్, వంశీ, సురేశ్, వై.శ్రీనివాసులు, అనితమ్మలు హాజరయ్యారు.ఈ సందర్భంగా రేగడి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా బలిజ సామాజిక వర్గం ఓటర్లు కీలకమని గుర్తు చేశారు.ప్రస్తుతం జరగుతున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో తగిన రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అప్పుడే తమ జాతిని గుర్తించిన పార్టీలకు ఆదరణ ఉంటుందన్నారు.అంతే కాకుండా ఈ ఎన్నికల్లో తమను ఓట్లు అడిగే ముందు రాజకీయ పార్టీలు తమకు ఏవిధంగా న్యాయం చేస్తారో స్పష్టంగా ప్రకటించిన తర్వాత ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు.అప్పుడు మాత్రమే అయా పార్టీలకు బలిజల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకు కే పరిమితం చేయడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యేలుగా అవకాశాలు ఇవ్వలేని పక్షంలో భవిష్యత్తులో ఎమ్మెల్సీలు మరియు ఏరకంగా అవకాశాలు కల్పిస్తారో ముందుగానే ప్రకటన చేయాలని కోరారు.ఇప్పటికి రాజకీయంగా బలిజలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభం



రాయచోటి టౌన్ ,మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో 3 వ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కోసం మ్యాక్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ శిక్షణ తరగతులు ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా సంస్థనుంచి కోటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో అర్థమెటిక్ మరియు ఆప్టిట్యూడ్ ప్రశ్నలకు తక్కువ సమయంలో మ్యాగ్జిమం లాజిక్ మరియు మినిమం మ్యాథమెటిక్స్ వంటి ప్రయత్నం ద్వారా సాధన చేయాలని సాధారణ స్థాయి విద్యార్థులకు కూడా ఈ శిక్షణ తరగతులు ద్వారా ఉద్యోగ సాధన సులభమవుతుందని తెలియజేశారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల నుండి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు విప్రో మరియు టిసిఎస్ వంటి బహుళజాతి సంస్థలకు ఎంపికయ్యారని కావున మిగిలిన విద్యార్థినీ విద్యార్థులు ఈ శిక్షణా తరగతుల అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రాంగణ ఎంపికలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ అంశాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ ,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్ధం బస్సు యాత్రను జయప్రదం చేయాలని వైఎస్ఆర్సీపీ శ్రేణుల పిలుపు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లోని ఇడుపులపాయలోని తన తండ్రి సమాధి దగ్గర నివాళులర్పించి ఎన్నికల ప్రచారాన్ని ఇడుపులపాయి నుండి ఇచ్చాపురం వరకు 21రోజులు పాటు నిర్వహిస్తున్న బస్సు యాత్ర జయప్రదానికై ప్రతి ఒక్కరూ రావాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ భాషా సంఘం డైరెక్టర్ రసూల్, వైస్ చైర్మన్ హాఫీజుల్లా, జేఏసీ కన్వీనర్ లు చంద్రమౌళి, పార్లపల్లి కిషోర్, కౌన్సిలర్ కోడి రమణ, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఇంటివద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019 నుండి వైఎస్ఆర్సీపీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలుపుతూ ప్రజల మనిషిగా నిరంతరం ప్రజలలో ఉండడానికి ప్రజలకు పూర్తి సంక్షేమాన్ని అందించడంలో ముందున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు నిర్వహించే బస్సు యాత్రను ప్రతి ఒక్క వైఎస్ఆర్సీపీ కార్యకర్త పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మూడు పార్టీ జండాల అజెండా ఒక్కటే.

## బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో తనూజా రెడ్డి.



పీలేరు మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లాపీలేరు ప్రజల సంక్షేమం, ప్రజా స్వామ్య పరిరక్షణ, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, మహిళల్ని సంపన్నులు చేయడం కోసం టీడీపీ,బిజేపి, జనసేన మూడు పార్టీల జండా అజెండా ఒక్కటేనని కూటమి ఎమ్మెల్లే అభ్యర్థి కిషోర్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డి అన్నారు. ఆమె పీలేరు పట్టణంలోనిజండా మాను వీధి, పెద్ద మసీదు వీధి పలు వీధుల్లోబాబు షూరిటీ- భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కూటమి పార్టీల మేనిఫెస్టోలో ఉన్న పథకాలను ఇంటింటా వివరించారు.ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెట్టు బడులు, రప్పించి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి కుల మతాలకు అతీతంగా సంక్షేమాలు అందించి రాష్ట్రం మొదటి స్థానంలో చంద్ర బాబు ఉంచారని, వైసిపి పార్టీ ఐదేళ్ల అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమాలు రద్దుచేసి, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా మార్చారని యువతకు ఉద్యోగ అవకాశాలు లేక తప్పుదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రగ్స్, గంజాయి మాఫియా నుండి రాష్ట్రాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేస్తూ మూడు పార్టీకూటముల ఉమ్మడి అభ్యర్థి కిషోర్ కుమార్ రెడ్డిని గెలిపించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అధికారంలోకి వస్తే ఐదు బ్రహ్మాస్త్రాలను అమలు చేస్తాం

## "కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి"



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుపర్చనున్న ఐదు బ్రహ్మాస్త్రాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ వేలూరు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు, వైఎస్ షర్మిలమ్మ ఆజ్ఞానుసారం ఐదు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ ఐదు అంశాల్లో ముఖ్యంగా మొదటిది ఇందిరమ్మ ఆసరా అని ఈ పథకాన్ని దేశంలోని ప్రతి పేద మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలను జమ చేయనుందని చెప్పారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంటి వాటిని దృష్ట్యాలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా దేశానికి వెన్నెముకగా ఉన్నటువంటి రైతులకు వారు పండించిన పంటకి అదనంగా 50 శాతం మద్దతు ధర వచ్చే విధంగా చట్టం తీసుకువస్తామని, రైతులకు రుణమాఫీ చేసే విధంగా ఒక కమిషన్ వేస్తామని, రైతులు వ్యవసాయానికి కొనుగోలు చేసే పరికరాలపై జీఎస్టీ ని పూర్తిగా తీసివేస్తామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రైతులకు సంబంధించి ఇవన్నీ అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దేశంలో నిరుద్యోగులు పెరగడంతో దేశంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉండటంతో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని భర్తీ చేస్తామన్నారు. దీని ద్వారా చదువుకునే యువత అంతా కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. అదేవిధంగా మీడ్డే మీల్స్ అంగన్వాడి ఆయాలకు వారి జీతాలను రెట్టింపు చేస్తామని పేర్కొన్నారు. దేశంలో ఉండేటువంటి కార్మికులకు రక్షణ కల్పించే విధంగా ఆరోగ్య బీమా తదితర వాటిని ఇచ్చేందుకు కాంగ్రెస్ ముందుందని ఆయన అన్నారు. ఈ ఐదు బ్రహ్మాస్త్రాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించే విధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులమంతా కష్టపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షుడు అంబకపల్లి శ్రీకాంత్, వేముల మండల అధ్యక్షుడు మహేంద్ర పాల్గొన్నారు.

# మృతుడు మరియన్న కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటాం

## : సీ ఐ చిరంజీవి, యస్ ఐ నాగ మురళి



కలసపాడు మేజర్‌న్యూస్: జిల్లాలోని కలసపాడు పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ సగిలి మరియన్న (58 ) మృతి చెందడం జరిగింది. మృతుడు పోలీస్ డిపార్ట్మెంట్లో హోంగార్డుగా సుమారు 30 సంవత్సరాల పాటు తన సర్వీసునుఅందించాడు. మంగళవారం మృతుని అంత్య క్రియలకు కడప జిల్లా ఎస్పీగారి ఆదేశాల మేరకు హోంగార్డు ఇన్చార్జి ఆర్ఐ శ్రీశైలం రెడ్డి మరియు కలసపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగ మురళి తన సిబ్బంది అంత్య క్రియల లో పాల్గొనడం జరిగింది. బూస్తాపన ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. పోలీస్ డిపార్ట్ మెంట్ నుండి రావలసిన పూర్తి ఆర్థిక సహాయాన్ని అందిస్తామని భరోసా కల్పించడం జరిగింది. అంతేకాకుండా కుటుంబంలో ఒకరికి హోం గార్డు ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. కలసపాడు పోలీస్ సిబ్బంది, పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో పనిచేసే సిబ్బంది, జిల్లాలో పనిచేసే సహచర హోంగార్డులు మరియు గతంలో కలసపాడు పోలీస్ స్టేషన్లో పనిచేసిన సిబ్బంది తరపున కూడా వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందచేయడం జరిగింది. మృతుని కుటుంబాన్ని పరామర్శించడానికి బంధువులు స్నేహితులు ప్రభుత్వ అధికారులు పోలీసు అధికారులు హోంగార్డులు రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరూ అంత్యక్రియ లలోపాల్గొన్నారు.

## జగనన్నను మళ్ళీ గెలిపించేందుకు మేమంతా సిద్ధం



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించి సిఎం చేయడానికి మేమంతా సిద్ధమని వైఎస్సార్ టియూసి జిల్లా అధ్యక్షుడు మల్లూరి జాషువా అన్నారు మంగళవారం నగరంలోని స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు సిద్ధం పేరుతో నేడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు జరుప తలపెట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. గడిచిన ఐదేళ్ల తమ ప్రభుత్వం పాలనలో ప్రతి జిల్లా రూపురేఖల్ని సమూలంగా మార్చి అభివృద్ధిపథంలో నడిపించామన్నారు ముఖ్యంగా ప్రతి కార్మికునికి పాదయాత్రలో మాట ఇచ్చిన ప్రకారం వారిని ప్రోత్సహించే రీతిలో వాహనమిత్ర ఇవ్వడం అంతేకాకుండా చిరు వ్యాపారుల కు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం, ఆర్ పి లకు ఎన్నాడులేని విదంగా 10 వేలు జీతాలు పెంచడం జరిగిందన్నారు, మళ్ళీ ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి కాబట్టి ప్రజలను కల్లబొల్లి మాటలతో మాయ చేయడానికి వస్తున్న ప్రతి పక్ష నాయకుల వ్యూహాలను తీపి కొట్టే విధంగా టిడిపి , జనసేన బిజెపి పార్టీలను చిత్తుగా ఓడించాల్సిన అవసరం ప్రతి కార్యకర్త పై ఉందన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే మేమంతా సిద్ధం బస్ యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సమావేశంలో వైఎ స్సార్‌టియూసి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి. నరసింహ, జిల్లా అధ్యక్షురాలు బండి.మరి యలు, కార్మిక యునియన్ నాయకులు నిర్మల, మోక్ష, షేర్ ఖాన్, మీరా, దస్తగిరి, అబ్దుల్ రౌఫ్, శ్రీధర్, రఫీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అనుమతులు ఎక్కడ? రవాణా చేసేది ఎక్కడ?



సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం మండలం జంగాల పల్లి ఇసుక క్వారీ నిలుపుదల చేయాలని సిద్ధవటం మండల తాసిల్దార్ మురాద్వావలీ కి వినతి పత్రం సమర్పించిన సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇన్‌చార్జ్ దశరథ నాయుడు మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసులు, వినతి పత్రం సమర్పించారు జంగాలపల్లె పెన్నా నది రహదారి గుండా ఇసుక రవాణా అనుమతులు లేవని ఒంటిమిట్ట మండలం దర్జీ పల్లి పేరుతో రవాణా పేరుతో మా ప్రాంతంలో ఇసుక రవాణా చేయడం విడ్డూరంగా ఉందని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేశారు దర్జీపల్లి పెన్నా నదిలోకి రహదారి ఉంటే ఇసుక రవాణా జరగకుండా నిలుపుదల చేస్తామని మండల తాసిల్దార్ మురాద్వావలీ వారికి తెలియజేశారు ఒంటిమిట్ట మండలం సంబంధించి మా గ్రామ పంచాయతీలో రవాణా జరిగితే అడ్డుకుంటామని తెలియజేశారు. క్లస్టర్ ఇంచార్జ దశరథ నాయుడు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలు సర్వ నాశనం చేస్తుందని ఒంటిమిట్ట మండలం సంబంధించిన ఇసుక రవాణా మా జంగాలపల్లి గ్రామపంచాయతీలో రవాణా జరగడం విడ్డూరంగా ఉందని మండల యంత్రాంగం వ్యవస్థలు ఏమైపోయాయో ఎక్కడ ఒంటిమిట్ట ఎక్కడ సిద్ధవటం ఇక్కడ రవాణా చేయడం విడ్డూరంగా ఉందని గతంలో మేము కూడా ఇసుక రవాణా కాంట్రాక్ట్ చేశామని ఇంత బరితెగించి చేయలేదని దర్జీపల్లి పెన్నా నదిలోకి వెళ్లడానికి రహదారి ఉందని అధికారులు పరిశీలించి ఇసుక రవాణా నిలుపుదల చేయాలని లేనిపక్షంలో ఇసుక క్వారీ వద్ద ధర్నా చేస్తామని అన్నారు.



## తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు

### భూపేష్ రెడ్డి తల్లి సరస్వతి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందిస్తారని తల్లి సరస్వతమ్మ అన్నారు మంగళవారం నియోజకవర్గ పరిధిలోని పెద్దముడియం మండలం జంగాల పల్లె గ్రామం లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ,భార్య జ్యోతమ్మ, చెల్లెలు ప్రశాంతమ్మ. ఈ సందర్భంగా సరస్వతమ్మ మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు.ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి రూ.15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు,ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని చెప్పి యువతను మోసం చేశారన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో బీబీ, లక్ష్మీ దేవి, వరాలు, మాబ్బి, బాబు చాన్, మాబ్బి, మగ్గం మస్తానీ, వి.బ్రహ్మానందరెడ్డి, షరీఫ్, వెంకటేశ్వర రెడ్డి, వై. మధుసూదన్ రెడ్డి, వి.మధుసూదన్ రెడ్డి, ఇస్మాయిల్, కె. బ్రహ్మానందరెడ్డి, కె. గోపాల్ రెడ్డి, కె.శివారెడ్డి, కె. బాలనాగిండ్డి, కె. మహేశ్వరరెడ్డి, కె. వెంగళరెడ్డి, కె. బాలిరెడ్డి, రమణయ్య, మాబువల్లి, చిన్న భాష, మా భాష, నన్నే, సామియా, కె. నారపు రెడ్డి, మలికిరెడ్డి రామసుబ్బారెడ్డి, మాబు పీరా. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రాబోవు ఎన్నికలలో కూటమిదే అధికారం

### ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో, స్థానిక పట్టణంలో వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరూ కలసి రావాలని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిజెపి కడపజిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో బొల్లవరం గోల్డన్ పార్కులో మంగళవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. బిజెపి-జనసేన-టిడిపి కూటమి అభ్యర్థిగా ప్రొద్దుటూరులో పోటీ చేస్తున్న నంద్యాల వరద రాజులరెడ్డికి ప్రదీప్ రెడ్డి వర్గం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి నంద్యాల వరద రాజులరెడ్డితో పాటు, నంద్యాల కొండారెడ్డి, రాజుపాలెం మాజీ జెడ్పిటిసి తోటా మహేశ్వరెడ్డి, చౌటపల్లె మాజీ సర్పంచ్ మార్తల ఈశ్వరమ్మ, లక్ష్మిరెడ్డి, యువనాయకుడు బచ్చల వీరప్రతాప్ పాల్గొన్నారు. బిజెపి తరపున అసెంబ్లీ కో-కన్వీనర్ గౌరీశంకర్, రాష్ట్రమైనార్టి ఎక్సిక్యూటివ్ మెంబరు మూళ్ళ అస్మత్, షకీలాబాను, సీనియర్ నాయకులు గురు ప్రసాద్, రవి, సుధాకర్ రెడ్డి బిజెవైఎం నాయకులు విక్రాంత్, వరప్రసాదరెడ్డి, జయలక్ష్మి ఇతరనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల మద్దతు కారణంగానే తనకు టికెట్ దక్కిందని, కోనేటి వెంకట రమణారెడ్డితో తనకు ఉన్న సంబంధాలను గుర్తుచేసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి-టిడిపి-జనసేన కూటమి విజయం కోసం అందరం పనిచేస్తామన్నారు. ప్రత్యేక ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిన కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డికి వరద రాజులరెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి, నంద్యాల కొండారెడ్డిలను బిజెపి, అనుబంధ సంఘాల నాయకులు సత్కరించి అభినందించారు.

## జిల్లాకు ఇచ్చిన హామీలను పరిష్కరించారా ?

### టిడిపి నేతలు మాధవి రెడ్డి, శ్రీనివాసులరెడ్డి



కడప అర్బన్, మేజర్‌న్యూస్ జిల్లాలో సిద్ధం కార్యక్రమానికి వస్తున్న ముఖ్యమంత్రి జిల్లాకు ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చావా అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి ,కడప టీడీపీ అభ్యర్థి మాధవి రెడ్డిలు ప్రశ్నించారు మంగళవారం వారి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ. ముఖ్య మంత్రి ఎన్నికల ముందు కడప జిల్లాకు ఇచ్చిన హామీల్లో కడప ఉక్కు ఫ్యాక్టరీ ,ప్రొద్దుటూరు పాల ఫ్యాక్టరీ ,నందలూరు ఆల్విన్ ఫ్యాక్టరీ, కడప షుగర్ ఫ్యాక్టరీ లను అభివృద్ధిలోకి తీసుకొని వస్తానని చెప్పిన జిల్లా ముఖ్యమంత్రి జగన్ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా సిద్ధం కార్యక్రమాన్ని చేయడం శోచనీయమన్నారు కడప బెంగళూ రు రైల్వే లైను అర్ధాంత రంగా ఆగి పోవడానికి మీరిచ్చిన లెటరే కారణమన్నారు తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఐటి సెజ్ కోసం స్థలాన్ని కేటాయిస్తే శిరిడి సాయి వాళ్లకు అప్పనంగా కట్టబె ట్టారని ఆరోపించారు కడపలో 2400 కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పుకునే వైసిపి నాయకులు నగర ప్రజలకు త్రాగడానికి నీళ్లు ఇవ్వలేని దుస్థితికి వచ్చారని విమర్శించారు. సిద్ధం కార్యక్రమానికి చేస్తున్న అంత హుషారు నీళ్లపై పెడితే బాగుం టుందని సూచించారు ఎన్నికల ప్రచారంలో భాగంగా హడావిడి చేసి నగర్ కూడళ్లను అభివృద్ధి పేరుతో ప్రజలకు ఇబ్బందులు చేస్తున్నారని పేర్కొన్నారు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సిద్ధం కార్యక్రమం సభలు జరుపుకోవడం తగదని ధ్వజమెత్తారు

## అభ్యర్థిత్వాన్ని నిలుపుకున్న బొజ్జ..?



బద్వేలు మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికలకు రాజకీయ పార్టీలు సర్వం సిద్ధం చేసుకుంటున్న సమయంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు తమ తమ అభ్యర్థిత్వని ఎత్తులు పై ఎత్తులు వేయడం సర్వసాధారణం ఈ నేపథ్యంలో బద్వేలు ఉమ్మడి పార్టీల నాయకుని అభ్యర్థిత్వం అనుక్షణం ఉత్కంఠంగా మారింది ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచుకోటైన బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీకి కేటాయించడంతో రాజకీయ వేడి కొంతమేరకు తగ్గిం దని చెప్పాలి అయినప్పటికీ ఎస్సీ అభ్యర్థుల వెనుక గాడ్‌ఫాదర్‌లాగా ఓసి నేతలు చక్రం తిప్పుతూ ఉండడం గత దశాబ్ద కాలంగా ఈ నియోజకవర్గంలో సర్వసాధారణము అధికార పార్టీపై ప్రజా వ్యతిరేకత ఓసి నేతల చేతుల్లో కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్న అధికార వైసిపి ఎమ్మెల్యేల పనితీరుతో విసిగిపోయిన బద్వేలు నియోజక వర్గం ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారనేది వాస్తవం దీనికి తోడు దివంగత మాజీమంత్రి బిజి వేముల వీరారెడ్డి కుమార్తె మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో తెలుగుదేశానికి పూర్వం వైభవం తెప్పించుకునేందుకు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలకు ముందుగానే గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు రితేష్ కుమార్ రెడ్డి పావులు కదుపుతుండగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిత్వాన్ని ఆశించిన బొజ్జ రోషన్న రితేష్‌తో కలసి బద్వేలు నియోజకవర్గం వ్యాప్తంగా పాదయాత్రలు భారీ ర్యాలీలు నిర్వహించారు. వ్యయా ప్రయాసలు లెక్కచేయకుండా ఆయన తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఎన్నికల వ్యూహాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ, జనసేనతో పొత్తు పెట్టుకోవడంతో ప్రజలు ఊహించని కొత్త కూటమి ఎన్నికల క్షేత్రంలో నిలిచింది. ప్రజా స్పందన బట్టి టిడిపి తీర్థం పుచ్చుకోవాలనే నాయకులు ప్రతిష్టంబన వీడిన తర్వాత చూద్దామనే ఆలోచనతో ఆచితూచి అడుగులు వేశారు. ఎన్నికల కోడ్ ప్రకటించిన తర్వాత పెద్ద ఎత్తున వలసలు ఉంటాయని భావిస్తున్న తెలుగు దేశం పార్టీ నాయకులు సందిగ్ధంలో పడ్డారు క్షేత్రస్థాయిలో బిజెపికి ఆశించిన నాయకత్వం లేకపోవడం హిందుత్వ మెజార్టీ ఓటింగ్ సిద్ధాంతాలపై విశ్వాసం లేని స్థానిక ప్రజలు బిజెపి అభ్యర్థిత్వాన్ని ఏ మేరకు సత్ఫలితం ఇస్తుందో తెలియని స్థితిలో ఉన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ముస్లిం మైనార్టీ దళిత మరియు క్రిస్టియన్‌లు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ వెంటే ఉన్నారు. అయితే ప్రస్తుతం బిజెపి మిత్రపక్షాలు అభ్యర్థిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన బొజ్జ రోషన్న అభ్యర్థిత్వం బలమైనది అయినప్పటికీ అన్ని వర్గాలను టిడిపి పార్టీని ఆకట్టుకుని ఎన్నికల క్షేత్రంలో వారి పూర్వ అభిమానాన్ని ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకు జాతీయ బిజెపి స్థానిక తెలుగుదేశం పార్టీ ఏ మేరకు తమ శక్తి యుక్తులు వినియోగిస్తారనేది ప్రస్తుతం ఓటర్ల మదిలో ఉన్న సందేహం.

# మంచినీటి కోసం కష్టపడుతున్న ప్రజలు



లక్కిరెడ్డిపల్లె మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామ హరిజనవాడ మంచినీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్న హరిజనవాడ గ్రామానికి మంచినీళ్లు పరిష్కారం చేయా లని ఆంధ్ర ప్రదేశ్ దళిత మిత్ర సంఘం లక్కిరెడ్డిపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబులేసు విజ్ఞప్తి చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మండలం లోని నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నా రని వారన్నారు హరిజనవాడ లో ఎస్ ఆఫ్ ది కాలము నుండి అనంత పురం గ్రామ మంచినీళ్లు లేక వేరే ఊరిలోకి వీళ్లు చేసుకొని తాగుతున్నారు కాబట్టి పై అధికారులు గుర్తించి ఈ అనంతపురం హరిజనవాడ గ్రామానికి మంచినీటి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నగర నిర్మాణ పనులను పరిశీలించిన కమీషనర్



కడప కార్పొరేషన్ మేజర్‌న్యూస్: కమీషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్ లో భాగంగా అన్నమయ్య జంక్షన్, కృష్ణ సర్కిల్ నుండి గోకుల్ జంక్షన్, దేవుని కడప రోడ్, మాచుపల్లి జంక్షన్, అల్మా స్పేట జంక్షన్ వినాయక నగర్ నందు నిర్మిస్తున్నటువంటి గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, రిమ్స్ అండర్ పాస్ రోడ్డు ప్రాంతాలను ఆర్ అండ్ బి అధికారులు, ఇంజనీరింగ్ విభాగ అధికారులు శానిటేషన్ విభాగా అధికారులతో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా అన్నమయ్య సర్కిల్ వద్ద జరుగుచున్నటువంటి నిర్మాణ పనులలో భాగంగా సర్కిల్ నందు ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు డ్రైనేజీ పై ఉన్నటువంటి సీ&డి వేస్ట్ ను తక్షణమే తొలగించు విధంగా చర్యలు చేపట్టవలసిందిగా టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు.అన్నమయ్య జంక్షన్ వద్ద నుండి కృష్ణ సర్కిల్ వరకు ఏర్పాటు చేస్తున్నటువంటి డ్రైనేజీ పై స్లాబ్ ఏర్పాటు చేయాలని అందుకు తగిన చర్యలు చేపట్టవలసిందిగా ఆర్ అండ్ విశాఖ అధికారులకు ఆదేశించారు.

# ద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో నాకు స్థానం కల్పించండి బొజ్జ రోశన్న



బద్వేలు, మేజర్‌న్యూస్:బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గంలో తనకు స్థానం కల్పించాలని బొజ్జ రోశన్న అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం విజయవాడలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జి మరియు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ మరియు రాష్ట్ర ఎన్నికల సహా ఇన్చార్జి సిద్ధార్థ నాథ్ సింగ్ మరియు రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి బద్వేలు నియోజక వర్గానికి చెందిన విశ్రాంత ఇంజినీరు బొజ్జ రోషన్న మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొజ్జ రోషన్న రానున్న శాసనసభ ఎన్నికలలో బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేయుటకు అవకాశం కల్పించవలసిందిగా రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. బద్వేలు నియోజకవర్గంలో నాకున్న విస్తృత పరిచయాలు మరియు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలన ప్రధానమంత్రి, నీతి వంతమైన సుపరిపాలన పరిపాలన ఎంతగానో నన్నుఆకర్షించింది. ఎన్ని కలలో అవకాశం కలిపించి బద్వేలు నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవ కాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కడప జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి , బిజెపి కడప జిల్లా ఇన్చార్జ్ దుద్దకుంట వెంకటేశ్వరరెడ్డి, కడప పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బారాయుడు, పాల్గొన్నారు.

# రెండు లక్షల బీమా అందజేత



పుల్లంపేట, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు ఖాతా ఉండి ఇటీవల మరణించిన ఒక మహిళ కుటుంబానికి బ్యాంకు అధికారులు 2 లక్షల రూపాయల బీమా చెక్కును అందజేశారు. మండల పరిధిలోని చెర్లోపల్లి కి చెందిన ఇండ్లూరి వెంకటసుబ్బమ్మ అనే మహిళా ఇటీవల మృతి చెందింది. ఆమెకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా సౌకర్యం పొంది ఉండడంతో ఆమె కుటుంబ సభ్యులకు బీమా చెక్కును బ్యాంక్ అధికారులు అందజేశారు. మృతురాలి కొడుకు ఇండ్లూరి వెంకటేష్ అసలు తన అమ్మగారు జీవనజ్యోతి బీమా పొందిన విషయం తెలియదని, బ్యాంకు అధికారులు చొరవ తీసుకొని తమకు బీమా చెక్కును అందించారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ బ్యాంకు నందు 18 నుండి 50 సంవత్సరాలు లోపు వయసు ఉన్న వారికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలు అందుబాటులో ఉన్నాయని, లబ్ధిదారులకు 4 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం పొందవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు విజయ్, శశికళ, వెంకట్రావు, జగ్గు బాబు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి నీటి ఎద్దడిని అధిగమిద్దాం

## జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్ ముందస్తు చర్యలు చేపట్టి తాగునీటి కొరత, వడదెబ్బ వంటి వేసవి సమస్యలను అధిగమించా లని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో "తాగునీటి కొరత, వేసవి వడగా ల్పులు, వడదెబ్బ, ముందస్తు జాగ్రత్త చర్యలు" పై.. జేసీ గణేష్ కుమార్, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఈ ఏడాది ముందస్తుగానే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో దీనిపై ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెండు నెలల పాటు.. ఇదే పరిస్థితి వుండే అవకాశాలు ఉన్నందున ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు.ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున.. ప్రజలకు తాగునీటి వసతి, ఆరోగ్య సంరక్షణ సహాయ సహకారంతో ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలు ఎక్కడా కూడా రాజకీయ పార్టీల ప్రమేయాన్ని అనుమతించకూడదన్నారు. రాజకీయ నాయకులతో ప్రారంభోత్సవాలు చేయడం, పార్టీ గుర్తులను ఉపయోగించడం కోడ్ ను ఉల్లంఘించి నట్లే అన్నారు. అన్ని మండలాల్లో ఎక్కడా కూడా తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ అధికారులు, మున్సి పల్ కమి షనర్లు, ఎంపిడివోలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధి కారులను ఆదేశించారు. అందులో భాగంగా విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. వీరన్న, ఇరిగేషన్ అధికారులు, అనుబంధ శాఖల జిల్లా అధికా రులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండిపల్లి ప్రచారానికి అపూర్వ స్పందన



రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్: మంగళవారం రోజు రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 22 వ వార్డులో మదనపల్లె రోడ్డు నుంచి ప్రచారం ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వార్డు నాయకులు బాణసంచాలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. వార్డులో ఇంటింటికి తిరిగిన రాంప్రసాద్ రెడ్డికి ఆప్యాయంగా పలకరించారు ఆయన మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని రాజంపేట పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే మన రాయిచోటి అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ముందుకు కదిలారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారాయణ రెడ్డి గారి కుమారుడు మండిపల్లి రాహుల్ రెడ్డి,మాజీ వీరభద్ర స్వామి టెంపుల్ చైర్మన్ ఎద్దుల ప్రసాద్, సంజీవరెడ్డి,రాజా, నాగరాజా,రెడ్డి శేఖర్,చిన్న, మహేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, నందగోపాల్, ఆనంద్ నాయుడు,నాగేశ్వరరావు,రాజు, టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలే వైఎస్సార్సీపి విజయానికి పునాది

## - మదనపల్లె వైసీపీ అభ్యర్థి నిస్సార్ అహ్మద్ వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్:సంక్షేమ పథకాలే వైఎస్సార్సీపి విజయానికి పునాదులని మదనపల్లె నియోజకవర్గం వైసిపి అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు.మదనపల్లి మండలం,దుబ్బిగానిపల్లి పంచాయతీలో మంగళవారం సర్పంచ్ బుడ్డయ్య ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,ఏపీ ఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం,ఎంపీపీ రెడ్డమ్మ వెలుగు చంద్ర,నిమ్మనపల్లి ఆర్బికె చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటా చలపతి,వైసిపి యువ నాయకుడు శశాంక్ రెడ్డి,డైరీ చంద్రారెడ్డి,కొత్తపల్లి కన్వీనర్ మహేష్ బాబు,కొత్తఇండ్లు కన్వీనర్ హబీబ్,స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొని పెద్ద ఎత్తున ఇంటింటికి వెల్లి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము చేయని విధంగా పేదల కోసం వైసీపీ ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.రాబోయే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని ఆదరించి మదనపల్లిలో పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించాలని కోరారు.ఒక అవకాశం కల్పిస్తే మదనపల్లి నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని స్పష్టం చేశారు.

## చంద్రబాబుకు మరోసారి ఓటమి తప్పదు

**వైసిపి జిల్లా అధ్యక్షుడు, మేయర్ కె.సురేష్ బాబు**



కడప అర్బన్, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు కు రాబోయే 2024 ఎన్నికల్లో మరోసారి ఓటమి తప్పదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ కె.సురేష్ బాబు జోష్యం చెప్పారు. మంగళవారం స్థానిక నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ప్రస్తుతం ఎన్నికల నగారా మోగిందని టిడిపి దాని మిత్ర పక్షాలు తమ పార్టీని ఓడించడానికి అనేక కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని అయినప్పటికీ ప్రజా బలం లేని చంద్రబాబు ఆయన మిత్ర పక్షాలు మరోసారి ఓటమిని చవిచూడాల్సి ఉంటుందని చెప్పారు 2019 ఎన్నికల ఫలితాలే మళ్ళీపునరావృతం అవ్వడం ఖాయమని పేర్కొన్నారు సీఎంగా వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాడని ఇందులో ప్రతి ఒక్కరూ లబ్ధి పొందారని చెప్పారు. నవరత్నాల పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించామని వివరించారు భూ కబ్జాల గురించి టీడీపీ నేతలు మాట్లాడటం హాస్యాస్ప దంగా ఉందన్నారు. టీడీపీ హయాంలో విచ్చలవిడిగా అవినీతి జరిగిందని ఇందులో భాగంగానే శ్రావణి అనే పేరుతో భూమిని మార్చారని ఆరోపించారు పవన్ కళ్యాణ్ నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు ఈ సమావేశంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఛైర్మెన్ పులి సునీల్ కుమార్, మాజీ జడ్ పి వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, ఒంటిమిట్ట సర్పంచ్,ఎంపీటీసీ మురళి ,శివ నారా యణ, ఉద్యాన శాఖ ప్రభుత్వ సలహాదారులు ప్రసాద్ రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జిలు సూర్యనారాయణ, మల్లికార్జున, ఎల్లారెడ్డి, రామ లక్ష్మణ రెడ్డి, ఆర్.వి.రమణ, వినోద్, రఘునాథ రెడ్డి, శంకరాపురం సింధు, జిల్లా యువజన అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పెద్దపుత్త లోకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా సాగిన విచారణ

**పిడికి వంత పాడుతున్న ఆర్జెడి.**
**అంగన్వాడీ కార్యకర్తలతో బహిరంగంగా విచారించాలి.**
**కామనూరు శ్రీనివాసులు రెడ్డి**




జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో అంగన్వాడి కార్య కర్తల నుంచి రూ.3వేలు డబ్బులు తీసుకున్నారు అనే విషయమై నేడు రీజినల్ జాయింట్ డైరెక్టర్ విచారణ చేయడం జరిగింది. మంగళ వారం జిల్లాలోని అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అవినీతి జరుగు తుందని తెలిపారు. జమ్మలమడుగు పట్టణంలోని ఎన్జీవో ఆయన మాట్లాడుతూ ఈ విచారణలో అంగన్వాడీ కార్యకర్తలను భాగం చేయకుండా తూతూ మంత్రంగా విచారణ జరగడం జరిగింది. ఆర్‌జెడి కడప పిడి వత్తాసు పలుకుతూ, నేను ఈ డిపా ర్ట్మెంట్ కాదని చెబుతూ, నాకు ఈ విషయాలన్నీ తెలియదని తెలుసుకుంటానని చెబుతూ, ఎటువంటి సమాచారం లేకపోకుండా, మాకు ఇవ్వకుండా తూతూ మంత్రంగా, అవినీతిపైన ఎటువంటి సమాచారాన్ని కూడా ఇవ్వకుండా, కేవలం పర్చేస్ (కొనుగోలు) కమిటీ అనేటువంటి పేరుతో విచారణను తప్పు దోవ పట్టించే ప్రయత్నం ఆర్‌జెడి చేయడం దుర్మార్గమైనది. పర్చేజ్ కమిటీ ద్వారా వస్తువులను కొన్ని మాట వాస్తవం అయితే, పర్చేజ్ కమిటీ ఎప్పుడు జరిగింది. అనే అంశం ఎక్కడ కూడా ఆర్జెడి చెప్పలేదు. పర్చేజ్ కమిటీలో 174 వస్తువులు ఉంటాయి. అయితే ఈ 174 వస్తువులలో అంగన్వాడి వర్కర్లు ఏఏ వస్తువులు కొనుగోలుకు మక్కువ చూపారు తెలపకుండా, జమ్మలమడుగు సిడిపిఓలు ఏ ఒక్క అంగన్వాడి వర్కర్‌ను సంప్రదించకుండా, అంగన్వాడీ కేంద్రానికి ఉపయోగపడే వస్తువులు కాకుండా, ఏకపక్షంగా వస్తువులను కొను గోలు చేయడం జరిగింది. ఈ వస్తువులను పర్చేజ్ కమిటీ కొనుగోలు చేయమని చెప్పినప్పటికీ, ఈ వస్తువుల కొనుగోలుకు సంబంధించిన నిధులు మొత్తం కూడా పిడి గారి ఆధ్వర్యంలోనే ఉంటాయి. పిడి గారు అంగన్వాడీ కార్యకర్తల అకౌంట్లో ఎందుకు అమౌంట్ వేసినట్లు స్పష్టంగా తెలియజేయాలని ఆర్జెడిని అడిగితే నేను ఈ డిపార్ట్మెంటుకు కొత్త అని చెబుతూ , నాకు ఈ విషయాలు ఏమీ తెలియని చెబుతూ కడప జిల్లా పిడి శ్రీ లక్ష్మిని కాపాడడం వెనక ఆర్జెడి బయట పెట్టాలి. నిన్న జరిగిన విచారణ మొత్తం కూడా పిడికి అనుకూలంగానే జరిగింది. అన్నారు దీన్ని బట్టి చూస్తే ఆర్‌జెడి కూడా పిడిని కాపాడడం కోసమే తూతూ మంత్రంగా విచారణ జరిపినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. తక్షణం కడప జిల్లా పీడిని ప్రభుత్వానికి సరెండర్ చేసి గౌరవ ఆర్జేడి చేసిన విచారణ పరిగణలోకి తీసుకోకుండా జుడీషియల్ ఎంక్వయిరీ జరిగితే గాని నిజాలు బయటపడమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## ఏ పార్టీకి కోవర్టును కాదు

**జనసేన అభ్యర్థి భాస్కరరావు**



పుల్లంపేట, మేజర్‌న్యూస్: తాను ఏ పార్టీకి కోవర్ట్ ను కాదని రైల్వే కోడూరు జనసేన అభ్యర్థి యనమల భాస్కర్ తెలియజేశారు. మంగళవారం పుల్లంపేట జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, రాజకీయ చర్చలు జరిపారని తెలిపారు. ఈ సందర్భంగా మరోసారి పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తాను ఏ పార్టీకి కోవర్టును కాను అని ,జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకొని మొదటిసారిగా రాజకీయ క్షేత్రంలోకి అడుగు పెట్టానని తెలిపారు. రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ప్రతి మండలాన్ని పారిశ్రామిక కేంద్రాలుగా మారుస్తానని , విద్యార్థులకు నూతన టెక్నికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. ప్రతి మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు, వర్ధన్న గారి ప్రసాద్, మాదం సుబ్రహ్మణ్యం, నల్లం శెట్టి కిషోర్, యనమల ప్రసాద్ బాబు, మహేష్, భాషా నరేష్ ,నాగినేని వెంకటేష్, పసుపులేటి రవి ,వెంకట సాయి, చరణ్ ,వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామాలయ అభివృద్ధికి గీదర సోదరుల విరాళం



గాలివీడు, మేజర్ న్యూస్ : శ్రీరామాలయం అభివృద్ధి పనుల నిర్మాణానికి లక్ష 1116 రూపాయలు ప్యారంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచి గీదర ఈశ్వర రెడ్డి కుమారులు గీదర ధర్మా రెడ్డి, ఎన్‌ఆర్‌ఐ గీదర నాగ భూషణ్ రెడ్డిలు విరాళంగా అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారని శ్రీ రామాలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మండలకేంద్రం గేటు వద్ద గల శ్రీ రామాలయంలో పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి తన వంతు సహకారంగా ఈ విరాళాన్ని అందించినట్లుగీదర కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో కూడా వీరు మండలంలో గీదర రెడ్డేమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి గాలివీడు మండల ప్రజల మన్నలను పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బ్రహ్మానంద రెడ్డి, ప్రమోద్ స్వామి, వీరా రెడ్డి, సిద్దారెడ్డి, రామ్మూర్తి, ఉమాపతి రెడ్డి, మధు, రెడ్డిప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు



రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని మారావారిపల్లి సమీపంలో స్కూటీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు ప్రమాదంలో ఇద్దరు పదో తరగతి విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి, మంగళ వారం 10వ తరగతి పరీక్షలు రాసి తిరిగి లక్ష్మీ గారి పల్లికి వెళ్లే సమయంలో అతివేగంగా వచ్చి ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీకొనడంతో వీరు ఇరువురు స్కూటీలో వెళుతున్న సందర్భంలో ఆర్టీసీ బస్సు ను ఢీకొనడంతో గాయాలయ్యాయి ఇందులో ఒకరికి తీవ్రంగా గాయాలవ్వడంతో తిరుపతి ప్రైవేట్ హాస్పిటలకు తరలించారు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు..

## బేటి బాచావో బేటి పడావో పై అవగాహన

**గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నేరం - సిడిపిఓ వి.సునీత**




వేంపల్లె మేజర్‌న్యూస్: బేటి బాచావో బేటి పడావో పై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించినట్లు వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో చక్రాయపేట, వేంపల్లె మండలాల అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండకుండా ఆడపిల్లలకు వివాహాం చేయరాదని స్పష్టం చేశారు. అలాగే బాలలకు సంబంధించి చట్టాల గురించి అవగాహన కలిగిండాలన్నారు. ఆడ పిల్లలను గౌరివించినప్పుడే సమాజ పురోగతి సాధ్యమని చెప్పారు. ఆడ పిల్లల జననాన్ని ప్రోత్సాహించేందుకు కృషి చేయాలన్నారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నేరమన్నారు. ఒకవేళ అలాచేస్తే శిక్షార్హులని తెలిపారు. ఆడ పిల్లలను బాగా చదివించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. అంతేకాకుండా జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ పిల్లలు, మహిళలు రక్షణ కోసం ఉన్న హెల్ప్ లైన్ నెంబర్లపై వివరించారు. అడల్ట్స్ డేటా ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు డాక్టర్ స్వర్ణలత, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ మండల నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా రత్నమయ్య, కార్యదర్శిగా సుందరయ్య, జిల్లా అధ్యక్షులు చిన్ని,**



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ కోసం నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యమించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పిలుపునిచ్చారు. మంగళవారం పోరుమామిళ్ల పట్టణంలోని యువకుల సమావేశం ఎం సుందరయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు. కడప జిల్లాలో చదువుకున్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో ఇతర దేశాలకు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి జీవిస్తున్నారని అన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ కోసం ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా పోరాడాలన్నారు.అనంతరం డివైఎఫ్ఐ పోరుమామిళ్ల మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షుడిగా ఎం. రత్నమయ్య, మండల కార్యదర్శిగా ఎం.సుందరయ్య, ఉపాధ్యక్షులుగా రామయ్య అనీఫ్, సహాయ కార్యదర్శులుగా కె కిరణ్, ఏ అక్రమ్. ట్రెజరర్‌గా శివ మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మండల కమిటీని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని ఎన్నిక చేయడం జరిగింది.

## స్పటిక శివాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధా



బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు మున్సిపాలిటీ లోని శ్రీకృష్ణదేవరాయ నగర్ లోని శివాలయం నందు ఈరోజు ఉదయం శ్రీకాశీవిశ్వేశ్వర స్పటిక లింగం ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జరగబోవు ఎలక్షన్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరొకసారి గెలిపించాలని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవించాలని బద్వేలు నియోజకవర్గ ప్రజలు మరొకసారి మీ పవిత్రమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని స్వామివారిని ప్రత్యేకంగా పూజించారు. ఈ పూజ కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ సుందరరామిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎర్రగొల్ల గోపాలస్వామి వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, 17 వార్డు కౌన్సిలర్ సత్యం వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులివెందుల వాసిపై కోడి కత్తులతో దాడి

### తనపై తనపై హత్యాయత్నం చేశాడని బాధితుడు ఆరోపణ



మదనపల్లి క్రైమ్, మేజర్‌న్యూస్ : మదనపల్లి మండలంలో పులివెందుల వాసిపై కోడి కత్తులతో ప్రత్యర్థులు దాడి చేసి హత్యాయత్నంకు పాల్పడ్డారు. ఈ ఘటన మంగళవారం వెలుగు చూసింది. తీవ్రకలకలం రేపిన ఘటనపై ఆస్పత్రి ఔట్ పోస్టు పోలీసుల కథనం.. పులివెందులకు చెందిన శ్రీనివాసులు తన చెల్లెలును మదనపల్లె మండలంలోని సీటీఎంలో కాపురం ఉంటున్న శేఖర్ కు ఇచ్చి పెళ్లి చేశాడు. కొంత కాలానికి శేఖర్ చనిపోవడంతో వారి దగ్గరి బంధువులు ఆమె ఆస్తిపై కన్నేశారు. కొంత కాలంగా ఆమెను బెదిరిస్తూ వేదిస్తుండ డంతో అన్నకు ఫోన్ చేసి సీటీఎం కు పిలుసుకుంది. ఆస్తికోసం గొడవలు వద్దని శ్రీనివాసులు బంధువులకు నచ్చజెప్పారు. వినకపోవడంతో వారిపై తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అగ్రహించిన ప్రత్యర్థులు ఇద్దరు కలసి రాత్రి శ్రీనివాసులు పై కోడి కత్తెలతో దాడి చేసి హత్యా యత్నంకు వడిగట్టారు. తీవ్రంగా గాయపడ్డ బాదితున్ని స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించారు. ప్రాణాపాయం లేదని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. తాలుక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తేనే టిడిపికి మద్ధతు

### మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనం



మదనపల్లె,మేజర్ న్యూస్ : టిడిపి ఎస్సి వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తే ఓట్లు వేసి గెలిపిస్తాం లేదంటే తరిమి కొడతామని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనం హెచ్చరించారు. మంగళవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ టిడిపి విజయం మాదిగల విజయం అన్న చంద్రబాబు తన వ్యాఖ్యలను మదనపల్లి బహిరంగ సభలో ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.విడిపోతే చెడిపోతాం కలిసి ఉంటే పోరాడుతామన్న నినాదంతో తాము పనిచేస్తున్నామని అయితే చంద్రబాబు, మందకృష్ణ మాదిగను పెంచి పోషించి వర్గీకరణ చిచ్చుపెట్టారన్నారు. మాలలు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అవకాశాలు దోచేశారనడం సహేతుకంకాదని తిప్పి కొట్టారు.ఏబిసిడి రాజ్యాంగ వ్యతిరేకమని అన్ని రాష్ట్రాలు ఆమోదం తెలిపి పార్లమెంట్ బిల్లు ఆమోదం పొందినప్పుడు మాత్రమే చట్ట రూపం దాల్చుతుందన్నారు. దేశంలో సార్వత్రిక ఎన్నికలు రావడంతోనే టీడీపీ బిజెపి అధికారంలోకి రాగానే వర్గీకరణ చేస్తామనడం, టిడిపి గెలుపు మాదిగల గెలుపు అనడం అర్ధరహితమని పేర్కొన్నారు. చంద్రబాబు ఎన్డిఏలో చేరడం చారిత్రాత్మక తప్పిదమన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడే పార్టీలకే మాలల మద్దతు ఉంటుందని ప్రకటించారు.చంద్రబాబు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని పక్షంలో టిడిపి ఎన్డీఏ వ్యతిరేకంగా మాలలు ప్రచారం చేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, వీరభద్ర, శివయ్య, గుండా మనోహర్, యమల చంద్రయ్య, మల్లెల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివామి దగ్ధం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామానికి చెందిన కాచన జయ చంద్రారెడ్డి కి చెందిన గడ్డివామి అగ్నికి దగ్ధం అయింది మంగళవారం సాయంత్రం ప్రమాదశాత్తు గడ్డివామికి నిప్పు అంటుకోవడంతో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే ప్రొద్దుటూరు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. జెసిబి సహాయంతో గడ్డివామిని పక్కకు లాగడంతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలను పూర్తిగా ఆర్పి వేశారు గడ్డివామి దగ్ధం కావడంతో సుమారుగా ఒక లక్ష రూపాయలు నష్టం వాటిలినట్లు రైతు తెలిపారు.

## టీడీపీని గెలిపించేందుకు మాదిగలు పూర్తిస్థాయిలో కృషి చేస్తాం

### ఎమ్మార్పీఎస్ నాయకులు



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నటువంటి కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీల ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల కోసం పూర్తిస్థాయిలో గెలుపుకు కృషి చేస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆరేటి వాసు, తంబళ్లపల్లి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎం.ఎస్.పి. నాయకులు, తెలిపారు. మంగళవారం ములకల చెరువు మండల కేంద్రంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, జిల్లా నియోజకవర్గ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం ములకలచెరువు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి ని ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి. నాయకులు పూలమాలవేసి, దుశ్యాలవాతో సన్మానించారు. అనంతరం ఆరేటి వాసు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ ఆదేశాల మేరకు, ఎంఎస్పి జాతీయ నాయకులు సొట్టా నరేంద్రబాబు సూచనల మేరకు రాష్ట్రంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎస్సీ వర్గీకరణ కోసం కృషిచేసిన, బిజెపి, తెలుగుదేశం పార్టీలకు ఓట్లు వేసి గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అధ్యక్షతన పోరాటాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కేంద్రంలో బిజెపి పార్టీలు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయన్నారు. మాదిగల సంక్షేమం కోరుకుంటున్న టిడిపి, బిజెపి పార్టీలకు ఓట్లు వేసి గెలిపించాలని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ప్రకటన చేయడం జరిగిందన్నారు. ఎంఎస్పి నియోజకవర్గం నాయకులు తిరుపాల్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి అయిన దాసరిపల్లి జయచంద్రరెడ్డి గెలుపు కోసం మాదిగలు శ్రమిస్తామని తెలిపారు. అనంతరం తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకే తాను రాజకీయాలలోకి రావడం జరిగిందని, రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకొన్న చంద్రబాబు నాయుడుని మళ్లీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకత్వంతో కలసి అన్ని మాదిగ పల్లెల్లో ప్రచారం నిర్వహించి వారి అండదండలు తీసుకుంటానని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భవాని వెంకటేష్, వెంకటప్ప, అంగడిల్లు రమణ, చౌడప్ప, మల్లికార్జున, తెట్టు కుమార్, సుధాకర, మల్లెల రవి, అంగళ్లు కుమార్, చంద్ర, కుమార్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులపై దాడి తగదు : ప్రసాద్ శర్మ



వేంపల్లె మేజర్‌న్యూస్: కాకినాడ శివాలయంలో అభిషేకం సరిగా చేయలేదంటూ అర్చకులపై వైకాపా నేత దాడి తగదని అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం రాష్ట్రాధ్యక్షులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన దాడికి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్చకులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తీవ్రంగా ఖండించారు. దేవాలయాల్లో అర్చకుల పాత్ర చాలా కీలకమైందన్నారు. అర్చకులను భగవత్ స్వరూపులుగా భక్తులు నమ్ముతారని, పూజా పురస్కారాలకు సంబంధించి ప్రతి కార్యక్రమాల్లో అర్చకులు లేనిదే జరగదన్నారు. భక్తుల బాగోగులు భగవంతునికి చేరవేసి వారి సమస్యలు తొలిగిపోవాలని అర్చకులతో పూజలు నిర్వహిస్తారని, అర్చకుల కాళ్ళు మొక్కే సంప్రదాయం హిందువులదని తెలిపారు. అర్చకులపై దాడి చేయడం అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు మరోకటి లేదన్నారు. ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దాడికి పాల్పడిన మాజీ కార్పొరేటర్ చంద్రరావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన కొండా నరేంద్ర



కురబలకోట,మేజర్‌న్యూస్ : ఏపీ మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎన్ఆర్ఏ, టిడిపీ నాయకులు కొండా నరేంద్ర మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొండా నరేంద్ర మాట్లాడుతూ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డితో తనకు ముందు నుంచి మంచి అనుబంధం ఉందని గుర్తు చేశారు.ఆయనకు పాలన పట్ల మంచి పట్టు ఉందని,ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ఏపీని ఎంతో అభివృద్ధి చేశాడని కొనియాడారు.ప్రస్తుతం రాజంపేట పార్లమెంట్ ఉమ్మడి పార్టీల అభ్యర్థిగా ఆయనను ఎంపిక చేయడం హర్షణీయమన్నారు.భారీ మెజారిటీతో ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డీవైఈవో శ్రీరామ్ పురుషోత్తం...



బి. కొత్తకోట, మేజర్‌న్యూస్: బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో జరు గుతున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాలను మంగళవారం మదనపల్లి డివిజన్ ఉప విద్యా శాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా డిపార్ట్మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్లు, పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్నారని సంతృప్తిని వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన జీవశాస్త్రం పరీక్షకు సంబంధించి 876 మంది విద్యా ర్థులకు గాను 823 మంది విద్యార్థులు హాజరయ్యారని, 53 మంది విద్యార్థులు గైరహాజరయ్యారని ఆయన తెలిపారు.

## మైనారిటీల అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం....

### డాక్టర్ మల్లెల రెడ్డి భాష.



పీలేరు మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని మైనారిటీలందరూ ఆర్థికంగా విద్య వైద్యం రాజ కీయంగా అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పీలేరు మాజీ జెడ్పిటిసి సభ్యుడు మాజీ సర్పంచ్ డాక్టర్ మల్లెల రెడ్డి భాష మంగళవారం తెలిపారు. ఆయన 14 సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ జాతీయ స్థాయిలో అభివృద్ధి చేశారని మైనారిటీ నిరుద్యో గులకు లక్షలాది ఉద్యోగాలు ఇచ్చారని మసీదులను మదరసాలను అభి వృద్ధి చేశారని. హజ్ హౌస్ లను నిర్మించారని రాయితీతో హజ్ యాత్రి కులకు ప్రోత్సహిం చారని ఆయన తెలిపారు. మైనారిటీల కోసరం ప్రప్ర థమంగా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలను ఇచ్చి వేలాది మంది మైనారిటీ నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని రంజాన్ తోఫా తోపాటు దుల్హన్ పథకం దుకాణ్ అవుర్ మఖాన్ ఏర్పాటు చేశారని. ఇమామ్లకు మౌజన్నలకు ప్రభుత్వ పరంగా జీతాలు ఇచ్చారని మైనారిటీలకు షాదీ మహల్ నిర్మాణాలు చేశారని పీలేరు నియోజకవర్గంలో రెండుసార్లు మైనారి టీలకు పార్టీ టికెట్లు ఇచ్చారని ఎంతోమంది ముస్లింలను సర్పంచులు ఎంపీ టీసీలు, జడ్పిటిసిలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు రాజ్యసభ సభ్యు లుగా చేశారని చంద్రబాబు నాయుడు ఎన్డీఏలో కన్వీనర్ గా ఉన్నప్పుడు బిజెపి నాయ కులను ఒప్పించి అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా చేశారని ఇనాం భూముల పరిరక్షణ నిమిత్తం వక్స్ బోర్డు కు జ్యుడీషియల్ అధికారాలు కల్పించారని ఇప్పటి ప్రభుత్వం వలె మైనారిటీలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపలేదని పీలేరు పట్టణంలో అర్హత ఉండి పట్టాభూమి ఉన్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి ఇస్తుందని డాక్టర్ మల్లెలరెడ్డి భాషా తెలిపారు.

# త్రాగునీరు ఇబ్బందులు బిందెలు పట్టుకొని మున్సిపల్ ఆఫీసును ముట్టడించిన ప్రజలు

## మైదుకూరు లో ప్రజల దాహం కేకలు - తాగునీరు సమస్య శాశ్వత పరిష్కారం చూపాలి ఇట్టా అయితే ఓటు ఎట్టా వేయాలి





మైదుకూరు, మేజర్‌న్యూస్: బోర్లు వేయడం చేతకాకుంటే చెప్పండి చందాలు వేసుకొని బోర్లు వేసుకుంటామని త్రాగునీరు సమస్యలను పరిష్కరించుకుంటామని డిమాండ్ చేస్తున్నా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు 12వ వార్డు ప్రజలు ,నాయకులు ఓట్ల కోసమే ఇంటి వద్దకు ప్రజల సమస్యలు తీర్చేటప్పుడు ఇట్టా అయితే ఓటు ఎట్టా వేయాలి రోడ్డెక్కి విమర్శిస్తున్న మహిళలు మైదుకూరులో ప్రజల దాహం కేకలు మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో సరాయిపల్లి రోడ్డు 11,12 వ వార్డు గత కొన్ని రోజులుగా త్రాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు దీనితో అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున త్రాగు నీరు అందించాలని మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. నీరు రెండు రోజులకు ఒక ట్యాంకి నీరు పంపిస్తున్నారు ఒక ఇంటికి కేవలం పది బిందేలను ఇవ్వాలని సిబ్బందికి చెప్పారు .ఆ పది బిందెల నీళ్లను ఎలా వాడుకోవాలో అర్థం కావడం లేదని ప్రజలు ఎద్దేవా చేశారు.అర కోర నీరు ఎలా సరిపోతాయని కమిషనర్ గారిని ప్రశ్నించారు.మీరు పంపిస్తున్న నీరు సరిపోవటం లేదని శాశ్వత పరిష్కారం కావాలని మీరు బోరు వేస్తారా లేకుంటే మా సొంత నిధులతో బోర్ వేసుకోవడానికి పర్మిషన్ అయినా ఇప్పించండి అని ప్రజలు కోరడంతో జరిగింది. కమిషనర్ స్పందిస్తూ ట్యాంకీలతో నీళ్లు పంపిస్తూ త్వరలో మీ నీటి పరిష్కారానికి స్వస్తి పలుకుతానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాకెట్ రఫీ, అక్బర్, మాచనూరు సుబ్బరాయుడు, సూరి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ విజయానికి బూత్ కమిటీలే కీలకం

## -సమన్వయంతో తంబళ్లపల్లిలో టీడీపీ జెండా ఎగరేద్దాం...
## -తంబళ్లపల్లి టిడిపి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి.



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ విజయానికి బూత్ కమిటీ సభ్యులే కీలకమనితంబళ్లపల్లి టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి నారాయణ స్వామి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు, టీడీపీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి పల్లి జయచంద్రా రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎం పర్వీన్ తాజ్, ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జీలు, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగా పర్వీన్ తాజ్ మాట్లాడుతూ పార్టీ నాయకుల అందరినీ సమన్వయం చేసుకొని బూతు లెవెల్లో పార్టీ కార్యక్రమాలను శంఖారావం రిజిస్టర్లను,సూపర్ సిక్స్ పథకాలు, బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి వాటిని ఓట్ల రూపం లోకి మలుచుకుని మనకు అధినేత అందించిన అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి విజయానికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లి కార్యకర్తలకు నాయకులకు అందరికీ నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సమన్వయం చేసుకుని ముందుకెళ్లి అందరి వద్ద మంచి పేరు తెచ్చుకుంటామని ఇప్పుడు ఎన్నికలు మనం గెలవాలి అంటే మన పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను మనం అధిగమించాలి . ప్రత్యర్థి పార్టీవారు మనమీద చేస్తున్న దుష్ప్రచారం విష ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దు వారు ప్రచారం చేస్తున్నట్టు నేను ఏ తప్పు చేయలేదు ఈ విషప్రచారం కూడా నేను రాజకీయాలను వచ్చాక చేస్తున్నారని, ఇక్కడ మనం విజయం సాధిస్తామని వారికి ఇక మునుగడ ఉండదని అందువల్ల ఇటువంటి చౌక బారు మాటలతో అయోమయానికి గురి చేయవచ్చని భావిస్తున్నారని వారి ఆటలు ఇంకా సాగవు మీ ఆశీస్సులతో నేను వారిని సమర్థవంతంగా ఎదుర్కొంటానని తెలిపారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్లు నారాయణస్వామి రెడ్డి, పాలగిరి సిద్ధ, ఆనంద్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జీలు. సి. గోపాలు. దేరంగుల నారాయణ బండారు వారి పల్లి నాగరాజు, బడి కాయలపల్లి సిద్ధప్ప నాయుడు, గుమ్మసముద్రం మనోహర్ నాయుడు, తుమ్మనగుంట ఆనంద రెడ్డి, మొటుకు శివ, బి. కొత్తకోట గంజి మోహన్. బూత్ కన్వీనర్లు ఎన్ వెంకటపతి, ఎన్ శ్రీరాములు, వి ఆంజనేయులు, తాతప్ప, గట్టు భాస్కర్ రెడ్డి, తుమ్మనగుంట రెడ్డి శేఖర్, గొల్లపల్లి చంద్రారెడ్డి, శీలం వారి పల్లి మోహన్ రెడ్డి, కటావూరు జయచంద్ర రెడ్డి, గట్టు రెడ్డన్న, గుమ్మసముద్రం సుబ్బిరెడ్డి, రామిరెడ్డి, నాయకులు రెడ్డివారి పల్లి భయ్యా రెడ్డి, చావడి కిట్టన్న, శీతోల్ల పల్లి భాస్కర్ రెడ్డి, ఎల్ఐసి రంగారెడ్డి, బండారు వారిపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, రంగప్ప యాదవ్, భయప్పగారిపల్లి విశ్వనాథ్ రెడ్డి పద్మనాభ తాకాటం వారి పల్లి, శత్రుఘ్న, గట్టు చంద్ర, కొండ కింద పల్లి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన గడ్డకు ఏమి చేసాడో ముఖ్యమంత్రి చెప్పగలడా? రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రిగా ఐదు సంవత్సరాల కాలంలో పుట్టిన గడ్డకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏం చేశాడో చెప్పాలంటూ తెలుగుదేశం పార్టీ రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధి లేని ప్రస్తుత ప్రభుత్వ, పాలకుల కారణంగా నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ముంపు వాసులు తీవ్రంగా నష్టపోయారని నూతన ప్రాజెక్టులు నిర్మించకపోయిన గత ప్రభుత్వాల నిర్మించినటువంటి ప్రాజెక్టులను కాపాడే విషయంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఒక్కసారి రాజశేఖర్ రెడ్డినిగెలిపించండి, ఒక్కసారి జగనన్న గెలిపించండి అంటూ నాలుగు దపాలుగా గెలిచిన వైసిపి ఎమ్మెల్యే స్థానిక శ్రీకాంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు తను చేసిన మేలును చెప్పి, తనను చూసి ఓటు వేయమని అడగాళన్నారు. 300 కోట్లతో పట్టణంలో ప్రారంభించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో ఎక్కడ ఎంత ఖర్చు చేశా రో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలంటూ ఆయన ప్రశ్నించారు. వెలిగల్లు ద్వారా అన్ని మండలాలకు నీటిని అందిస్తానని మాట మరచిన శ్రీ కాంత్ రెడ్డి మండలాల్లో పర్యటించి తనకు ఓటు వేయమనే పరిస్థితులు ప్రస్తుతం లేవని ఆయన గుర్తు చేశారు. పట్టణంలో ఎటు చూసినా పేదలు, పేదరికం కనిపిస్తుంటే అర్హులకందని జగనన్న కాలనీల ఎందుకన్నారు.గత ప్రభుత్వంలో నిర్మించిన భవనాల్లోనే పాలన కొనసాగిస్తున్నారే తప్ప జిల్లా కేంద్రంగా అయినప్పటి నుండి ఎటువంటి నూతన నిర్మాణాలను చేపట్టలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటుతో వారే గట్టిగా బదులు ఇస్తారని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

# అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు జగన్ ప్రభుత్వానికే సొంతం



సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి, అమర్నాథ్ రెడ్డి పార్లమెంట్ అభ్యర్థి మిథున్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని సిద్ధవటం మండల వైసీపీ ఇన్చార్జ్ మేడ మధుసూదన్ రెడ్డి అన్నారు బుధవారం ఉప్పరపల్లిలో గడప గడప తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి కరపత్రాలు పంపిణీ చేస్తూ వైయస్సార్ పార్టీని ఆదరించాలని తెలియజేశారు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని రాష్ట్ర బడ్జెట్ ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా కూడా చెప్పిన మాట ప్రకారం నవరత్నాల్లో భాగంగా ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్సార్ పార్టీకే చెల్లుతుందని మండల వైసీపీ ఇన్‌చార్జి మధుసూదన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు రఘునాథ్ రెడ్డి, రాజంపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి వైయస్సార్ పార్టీ మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డిసర్పంచ్ బాలాజీ మండల ఉపాధ్యక్షులు ప్రతినిధి ఈశ్వరయ్య, సుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ కె.వి సుబ్బయ్య తదితర వైసిపి కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాచమల్లు ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పురపాలక పరిధిలో 29 వ వార్డులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం శేగిరెడ్డి గంగిరెడ్డి నాయకత్వంలో స్థానిక కౌన్సిలర్ మోతుకూరు జయలక్ష్మి, మోతుకూరు బాల కృష్ణ ఆధ్వర్యంలో శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి ఇంటికీ అందిన జగనన్న సంక్షేమ పథకాలు నేరుగా మహిళాల బ్యాంక్ అకౌంట్ లో జమ అయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేగిరెడ్డి గంగాధర్ రెడ్డి,కోనేటి రామసుబ్బయ్య, గుద్దేటి భార్గవ్,,కోనేటి రామసుబ్బయ్య,,శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న

సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కడప, కోటిరెడ్డి సర్కిల్, కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, చాపాడు, మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు టౌన్, పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె.

అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం,

సంప్రదించాల్సిన నెంబర్లు : 9177345622, 8897594213, 9491490468

# మిట్స్ కళాశాల కెరీర్ డెవలప్మెంట్ ఇంటరాక్షన్ ప్రొగ్రాం



కురబలకోట, మేజర్‌న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారు మంగళవారం కెరీర్ డెవలప్మెంట్ఇంటరాక్షన్ ప్రొగ్రాంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్.ఎస్.రెడ్డి, సైంటిస్ట్, డి.ఆర్.డి.ఓ బెంగళూరు మరియు కళాశాల పూర్వ విద్యార్థి పాల్గొన్నారు. విద్యా ర్థులకు గేట్ ఎక్సమ్ ఎంతో ప్రాముఖ్యత కలిగివుందని, ప్రతి ఒక్క విద్యార్థి గేట్ ఎక్సమ్ కు ప్రిపేర్ అయి మంచి స్కోర్ సాధించాలని ఆయన అన్నారు. గేట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత,మీరు దేశంలోని అగ్రశ్రేణి సంస్థలలో ప్రవేశం పొందడమే కాకుండా దేశంలోని అగ్రశ్రేణి కంపెనీలలో నేరుగా ఉద్యోగాలు పొందవచ్చు నన్నారు. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీ రింగ్ (గేట్) స్కోర్ సహాయంతో ప్రతిష్టాత్మక ఐఐఎస్సీ, ఐఐటీ, నిట్‌లు వంటి సంస్థల్లో ఎంఈ/ఎంటెక్, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశిం చొచ్చు నన్నారు. బార్క్, భెల్, ఐవోసీఎల్, ఎన్‌టీపీసీ, పీసీఐఎల్, సెయిల్, గెయిల్, ఓఎన్‌జీసీ వంటి విభాగాల్లో గేట్ స్కోర్ ఆధారంగా ఉద్యోగావకాశాలు పొంద వచ్చని, గేట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు (ఇంజనీరింగ్ విభాగాల్లో) సీఎస్ ఐఆర్ పరిధిలోని లాబొరేటరీల్లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌లకు అర్హులు అని కూడా అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్,అల్యూమిని కో–ఆర్డినేటర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చలపతి రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

## స్వచ్ఛభారత్ కార్మికుడిని కొట్టడం దుర్మార్గమైన చర్య
## ఏఐటియుసి జిల్లా కార్యదర్శి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని రంగస ముద్రం పంచాయతీలో స్వచ్ఛభారత్ కార్మికుడిని కొట్టి , అసభ్య పదజాలంతో దూషించిన దేశాయ్ వెంకట చలపతిరెడ్డి పై చర్యలు తీసుకోవాలని పంచాయ తీ కార్మికులు విధులను బహిష్కరించారు. పంచాయితీ ఈవో రాజీవ్ రెడ్డి కి, సర్పంచ్ రవి ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందించి, కార్మికులు తమకు న్యా యం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకు లు మస్తాన్ మాట్లాడుతూ గతంలో చలపతి రెడ్డి అనే వ్యక్తి నలుగురు పంచా యతీ సిబ్బందిపై ఈ విధంగానే దుర్భాషలాడి, అసభ్య పదజాలంతో హేళనగా మాట్లాడినను, పంచాయతీ కార్మికులను ఈ విధంగా దూషించి ,కొట్టడం తిట్ట డం వంటి పనులు చేసినప్పటికీ , కార్మికులు ఎటువంటి చర్యలు తీసుకోకపో వడం వలన, అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడం నీతిమాలిన చర్య అని అన్నారు. పంచాయతీ కార్మికులు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీధులలోడ్రైనేజీ, లైటింగ్ వేయడం, త్రాగునీరు సమస్య రాకుండా చూడడం , కుక్క, పంది మొదలగు రకరకాల జీవరాసులు చనిపోతే శుభ్రం చేసి దూరం గా పారవేయడం, ప్రజలకు ఎటువంటి వ్యాధులు, ఇబ్బంది కలవకుండా చూడడం వలన ఈరోజు ప్రజలు ప్రశాంతంగా ఉన్నారన్నారు. లేకపోతే పట్ట ణం ఏవిధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించుకోవాలని ప్రజలు పంచాయతీ సిబ్బందిపై, హరితరాయబారులు వంటి కార్మికుల పైన కొట్టిన దుర్భాషలాడిన దేశాయ్ చలపతి రెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కార్మికుని న్యాయం చేయకపోతే సమ్మెను కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రంగసముద్రం పంచాయతీ కార్మికులు, ప్రసాద్, గణేష్, గోపన్న, మధు, లక్ష్మీదేవి , చిన్న, యేసు రత్నం, జయన్న, మేరీ, అధిక సంఖ్య లో కార్మికులు పాల్గొన్నారు.

# 27 నుంచి వైవీయూ మార్నింగ్ కళాశాల తరగతులు

కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: యోగివేమన విశ్వవిద్యాలయ పీజీ కళాశాల తరగతులు ఈ నెల 27వ తేదీ నుంచి ఒంటిపూట తరగతులు నిర్వహిస్తు న్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డి తెలుపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తరగతులు ఉంటా యన్నారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా విద్యార్థుల సౌకర్యార్థం ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. బోధనేతర సిబ్బంది యధావిధిగా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని వేళలు ఉంటాయన్నారు

# కేవీబీవీ ఓరల్ హెల్త్ ప్రోగ్రామ్ నిర్వహించిన డా.సబిత



కలసపాడు మేజర్‌న్యూస్:మండలం లోని కేజీబీవీ స్కూల్ లో డాక్టర్ సబితా ఆధ్వర్యంలో విద్యార్థులు వైద్యశికిత్సలు నిర్వహించారు. విద్యార్థులను పరిశీలించి నోటి మరియు దంత శుభ్రత గురించి వివరించడం జరిగింది , ఈ కార్య క్రమం లో డా: సబిత మాట్లాడుతూ విద్యార్థులు ఉదయం లేచిన వెంటనే నోటిని పండ్లనుశుభ్రంగా తోముకొని శుభ్రత పట్ల ఎల్లప్పుడూ ఆసక్తితో శరీరాలు అవయవాల పైన పళ్ళ నుశుభ్రంగా ఉంచుకోవాలని డెంటిస్ట్ డాక్టర్ సబిత వివారించారు ఈ కార్యక్రమంలో.ఏ.ఎన్.మ్ కుమారి, ఆశా, సౌజన్య. కస్తూరి గాంధీ పాఠశాల సిబ్బంది విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లపై బొజ్జల సుధీర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై నిరసన



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: బొజ్జల సుధీర్ రెడ్డి వాలంటీర్లను టెర్రరిస్టుగా పోల్చడం సరైన పద్ధతి కాదంటూ పులివెందుల పట్టణంలోని వాలంటీర్లు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన ఉదయం 5 గంటల నుంచి పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని. ఇది మీ నియోజకవర్గంలో ఏ వీధి చివరలో ఆగి చూసిన కనిపిస్తుంది. అలాంటిది మీకు కనిపించలేదా అని అన్నారు. అలాగే ప్రతి నెల పదవ తేదీ లోపల రైస్ బండి వద్ద వాలంటీర్ కనిపించడం లేదా. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు మేము చేస్తున్నప్పటికీ మమ్మల్ని టెర్రరిస్టులుగా మాట్లాడడం సరైన పద్ధతి కాదు. ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు వాలంటీర్లపై చేయడం నీకు తగునా అని వారు నిలదీశారు. వెంటనే మీ ఆరోపణలు సరైనవి కాదని తప్పు తెలుసుకొని క్షమాపణ చెప్పాలని. లేనిచో తీవ్ర పరిణామాలు తప్పవని వారు హెచ్చరించారు.

# మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని మహిళలు ఆగ్రహం



సిద్ధవటం, మేజర్‌న్యూస్ :సిద్ధవటం మండలం మాధవరం మేజర్ గ్రామ పంచాయతీ భద్రాద్రి భావనారాయణ స్వామి వీధిలో మంచినీళ్లు వారం రోజు ల నుండి రావడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు మహిళలు మీడి యాతో మాట్లాడుతూ మా ప్రాంతంలో మంచినీళ్లు రాక అవస్థలు పడుతున్నా మని మంచినీళ్లు కూడా కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందని సమస్య పరిష్కారం చేయాలని మహిళలు ఖాళీ బిందెలతో ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచా యతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య వివరణ కోరగా ఆ ప్రాంతంలో మంచినీటి సమస్య పరిష్కారం దిశగా ఏర్పాటు చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ సంబంధించిన బోరు రిపేర్ లో ఉందని సమస్య పరిష్కారం రెండు రోజులు అవుతుంది అని గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య తెలిపారు.

# రాజకీయ పార్టీల ప్రచారాలకు ముందుస్తు అనుమతి తప్పనిసరి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచార కార్యకలాపాలు చేపట్టా లనుకున్న రాజకీయ పార్టీల ప్రతినిధులు.. కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతి నిధులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సాధారణ ఎన్నికల దృష్ట్యా.. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతిని ధులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోదలిచే రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పని సరిగా సంబంధిత నియో జకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్ద అనుమతి పొందాలన్నారు. అనుమ తి లేకుండా ప్రచార కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. నాయకుల ర్యాలీలు, స్టార్ క్యాంపె యిన్, రోడ్ షో లాంటి కార్య క్రమాల కోసం 48 గంటల ముందే అనుమతి తీసు కోవాలన్నారు. డోర్ టూ డోర్ ప్రచారానికి కూడా పర్మిషన్ తప్పక తీసుకోవా లన్నారు. ఇప్పటికే.. మెడల్ కోడ్ కాండక్ట్ (ఎం.సి.సి.) పై రాజకీయ పార్టీల ప్రజాప్రతిని ధులకు, ప్రజలకు మీడియా ద్వారా అవగాహన కల్పించడం జరిగింద నన్నారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేశామ ని, జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా మడల్ కోడ్ ఉల్లంఘన చర్యలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టడం జరుగుతోందన్నారు. సువిధ సర్వీసు ద్వారా మంగళవారం నాటికి 271 అనుమతుల కోసం దరఖాస్తులు రాగా.. అందులో 165 దరఖాస్తులకు అను మతులు ఇవ్వడం జరిగిందని, పలు కారణాల వల్ల 65 పెండింగులో ఉంచగా, 45 రిజెక్ట్ చేయడం జరిగిం దన్నారు. ఓటర్ల జాబితాను సంబం ధించి.. ఎన్నికల వరకు కూడా ఫార్మ్–6 అభ్యర్థనలు స్వీకరించడం జరుగు తుందన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా కేవలం ప్రభుత్వ ఉద్యోగులు, హెచ్.ఆర్. పాలసీ నియామక ఉద్యోగులకు మాత్రమే విధులు కేటాయించడం జరిగిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం అభ్యర్థులు ప్రచార నిమిత్తం విని యోగించే బ్యానర్లు, జెండాలు, టోపీలు, వివిధ మాధ్య మాల ద్వారా ప్రచారం నిర్వహించే అడ్వర్టైజ్మెంట్స్ లకు సంబంధించిన రేటింగ్ కార్డు కూడా ఇవ్వడం జరుగుతుంద న్నారు. పార్టీ అభ్యర్థులు పర్మిషన్ తీసు కున్న ప్రకారమే ఖర్చు చేయాల న్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.హరి ప్రసాద్ (తెదేపా), కానుగ దానం (బీఎస్పీ), జి. లక్ష్మణ్ రావు (బిజెపి), ప్రసాద్ గౌడ్ (కాంగ్రెస్), ఎం. మల్లికార్జున (వైఎస్ఆర్ సిపి), డా.బి శ్రీనివాసులు (ఆప్) జి.చంద్రశేఖర్ (సీపీఐఎం) తదితరులతో పాటు.. ఎన్నికల నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన సదస్సు



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని హెచ్ఎంఎం హైస్కూ ల్లో మంగళ వారం ఓటు హక్కు పై రెవె న్యూ అధికారులు అవ గాహన సదస్సు ను ని ర్వహించారు.18 సం వత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకో వాలని ముఖ్యంగా విలువను తెలుసుకోవాలని తాసిల్దార్ శివ రాముడు, ఆర్ఐ రాజశేఖర్ లు తెలిపారు.. ముఖ్యంగా ప్రతి ఒక్క విద్యార్థిని ఓటుపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మెలుకువలు తెలుసుకోవచ్చని వారు పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటరమణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.